# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :225 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: మంగళవారం 12-11-2024 | పేజీలు:4 వెల: 2.00


## ఢిల్లీని కమ్మేసిన పొగమంచు

న్యూఢిల్లీ, నవంబర్ 11: దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం కొనసాగుతోంది. గత పది రోజులుగా రాజధాని ప్రాంతంలో కాలుష్యం తీవ్రస్థాయిలో ఉంది. సోమవారం ఉదయం కూడా గాలి నాణ్యత సూచి అధ్వానంగా నమోదైంది. అదేవిధంగా నగరాన్ని పొగమంచు దట్టంగా ఆవహించింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. ఉదయం 9 గంటలకు ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 349గా నమోదైంది. రాజధానిలోని కొన్ని ప్రాంతాల్లో గాలి నాణ్యత సూచి 400కి (తీవ్రమైన స్థాయి) పైనే నమోదైంది. బవానాలో ఏక్యూఐ 401, జహంగీర్‌పురిలో 412, ఆనంద్ విహార్‌లో 378, అశోక్ విహార్‌లో 379, ద్వారకా సెక్టార్ 8లో 356, ఇందిరా గాంధీ ఇంటర్నేషన్ ఎయిర్‌పోర్ట్ ప్రాంతంలో 336, ముంద్కా ప్రాంతంలో 379, ద్వారకాలో 379, పంజాబీ బాగ్‌లో 385, ఆర్కే పురంలో 368, రోహిణిలో 383, వజీర్‌పూర్‌లో 391గా ఏక్యూఐ లెవల్స్ నమోదయ్యాయి. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో గాలి నాణ్యత సూచీ 140తో మోడరేట్ కేటగిరీలో నమోదైంది.

## సమగ్ర ఇంటింటి సర్వేను సక్సెస్ చేద్దాం..



వేములవాడ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కు ప్రతి తెలంగాణ పౌరుడు సహకరించి సక్సెస్ చేయాలని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇంటింటి సమగ్ర సర్వే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిర్వహిస్తున్నామన్నారు. ఇది ఎవరి సమాచారాన్ని ఇబ్బంది పెట్టేందుకు కాదన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక దిక్సూచి అవసరాల కోసం తీసుకుంటున్న సమాచారం మాత్రమే అని గుర్తు చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం, కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు ఏం చేశారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. బీసీల గురించి మాట్లాడే అర్హత కేసీఆర్, కేటీఆర్ లకు లేదన్నారు. మీ పార్టీ అధ్యక్ష, కార్యనిర్వహక పదవి, ప్రతిపక్ష పదవి బీసీలకు, ఎస్సీలకు ఒక్కోటి ఇస్తే మీకు బీసీల గురించి మాట్లాడే అర్హత ఉంటుందన్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసిన మీకు బడుగు, బలహీన వర్గాల గురించి మాట్లాడే అర్హత ఎక్కడిదన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న ఈ కుల సర్వే దేశ వ్యాప్తంగా జరగాలని డిమాండ్ వస్తుందన్నారు. కుల సర్వే ఇష్టం లేని బీజేపీ తెలంగాణలో బీసీలకు అన్యాయం చేయాలని చూస్తున్న బీఆర్ఎస్ కలిసి సర్వే పై అక్కడక్కడ అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నార న్నారు. జీవో నెంబర్ 18 ద్వారా యావత్ తెలంగాణలో సమాచారం సేకరించి అసమానతలు తొలగించి అన్ని రకాలుగా న్యాయం చేయాలనే ఆలోచనతో ముందుకు పోతున్నామన్నారు.ఆప్షనల్ గా ఆధార్ కార్డు ప్రజల స్థితిగతులు తెలవడానికి మాత్రమే సర్వేలు అడుగుతున్నారని, బ్యాంకు వివరాలు అవసరం లేదని సూచించారు. ప్రభుత్వం కేవలం సమాచారం సేకరిస్తుందని, ఎలాంటి అనుమానాలకు తావు లేదన్నారు. సమాచార సేకరణకు వస్తున్న ఎన్యుమరేటర్స్ కు సమాచారం ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రాజకీయ పార్టీల రెచ్చగొట్టే వ్యాఖ్యలకు ప్రభావితం కావద్దని విజ్ఞప్తి చేశారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన మీ ఆకాంక్షలకు అనుగుణంగా వచ్చిందన్నారు. భవిష్యత్ ప్రణాళికలతో ముందుకు పోతున్నామని, అందరం కలిసికట్టుగా తెలంగాణను అభివృద్ధి పరుచుకుం దామని కోరారు. సమావేశంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులను ఇబ్బంది పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోండి



హైదరాబాద్, నవంబర్ 11:ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకునేది లేదని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అలాంటి వ్యాపారులపై అవసరమైతే ఎస్సెన్సియల్ సర్వీసెస్ మెయింటెనెన్స్ యాక్ట్ కింద చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న సంఘటనలు దృష్టికి రావటంతో స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు. రైతులు పండించిన పంట ఉత్పత్తుల కొనుగోళ్లలో మోసాలకు పాల్పడటం, రైతులను గందరగోళానికి గురి చేయటం, రైతులను వేధించటం లాంటి సంఘటనలపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రమంతటా ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరిగేలా అన్ని జిల్లాల కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులుంటే వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరించాలని తెలిపారు. సోమవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పత్తి కొనుగోళ్లు బంద్ చేస్తున్నట్టు జిన్నింగ్ మిల్లులు ప్రకటించాయి. సీసీఐ, రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఇకపై పత్తి కొనుగోలు చేయబోమని రాష్ట్ర జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లుల యాజమాన్యాల సంఘం ప్రకటించింది. ఆదివారం సమావేశమైన సంఘం నేతలు పత్తి కొనుగోళ్ల నిలిపివేతకు సంబంధించి కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, సీసీఐ సీఎండీకి లేఖ రాశాయి. పత్తి కొనుగోలులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) అమలు చేస్తున్న అడ్డదిడ్డ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు లేఖలో పేర్కొన్నాయి. ఈ సీజన్‌లో తెలంగాణలో రైతుల నుంచి పత్తి కొనుగోలుపై సీసీఐ ఎన్నడూ లేని విధంగా కొర్రీలు పెడుతున్నది. రెండు రోజుల క్రితం సీసీఐ తీసుకున్న నిర్ణయం ఇటు మిల్లులకు, అటు రైతులకు శరాఘాతంగా మారింది. మొన్నటి వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 318 జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోలు చేసేది. కానీ శనివారం నుంచి సీసీఐ ఈ విధానాన్ని ఎత్తేసి కొత్త విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. దీని ప్రకారం ఒక జిల్లాలోని మిల్లులకు ఎల్1, ఎల్2, ఎల్3.. ఇలా క్రమసంఖ్యను కేటాయిస్తుంది. క్లస్టర్ల వారీగా విభజించి మొదటి మిల్లులో సామర్థ్యం మేరకు కొనుగోళ్లు పూర్తయిన తర్వాతే మరో మిల్లులో కొనుగోళు ప్రారంభిస్తుంది. అప్పటి వరకు మిగిలిన మి ల్లుల్లో ఎలాంటి కొనుగోళ్లు ఉండవు. సీసీఐ పత్తి కొనుగోలులో ఇష్టారీతిగా కొర్రీలు పెడుతూ తెలంగాణ రైతులను ఇబ్బంది పెడుతుంటే బాధ్యతగా వ్యవహరించాల్సిన మార్కెటింగ్ శాఖ చేష్టలుడిగి చూస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ సచివాలయానికి, మార్కెటింగ్ శాఖకు తిరగడానికే సరిపోతున్నారని, క్షేత్రస్థాయిలో పరిస్థితిని చక్కదిద్దడంలో పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పత్తి కొనుగోలులో రైతుల ఇబ్బందులు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. సచివాలయంలో కూర్చొని సమీక్షలు చేసినంత మాత్రాన సమస్యలు పరిష్కారమవుతాయా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఢిల్లీ వెళ్లి సీసీఐ అధికారులను కలిసి తేమ శాతం సడలింపుపై, కొత్తగా అమలు చేస్తున్న నిబంధనల తొలగింపుపై ఎందుకు విజ్ఞప్తి చేయడం లేదని ప్రశ్నిస్తున్నారు.

## చేతకానప్పుడు హామీలు ఎందుకివ్వాలి

హైదరాబాద్, నవంబర్ 11: ఎన్నికల్లో గెలవాలనే ఉద్దేశంతో చేతకాని హామీలు ఇచ్చారని, కానీ ఇప్పుడు అవి అమలు చేయాలంటే సీఎం రేవంత్‌కు తలపానం తొకకు వస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ ఎద్దేవా చేశారు. చేతకానప్పుడు అసలు హామీలు ఎందుకివ్వాలని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడి సాయం ఎగ్గొట్టడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. చేతకాని హామీలు ఇవ్వడమెందుకు, అధికారంలోకి వచ్చాక చేతులెత్తేయడం ఎందుకని ప్రశ్నించారు. అడ్డగోలు నిర్ణయాలతో అన్నదాతను ఆగం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంతోషంగా సాగిన వ్యవసాయాన్ని సంక్షోభంగా మార్చారని విమర్శించారు. నిన్న వానాకాలం రైతుబంధు ఎగ్గొట్టారు, నేడు యాసంగి పెట్టుబడి సాయానికి పాతరేస్తారట అని ఫైరయ్యారు. దగా పాలనకు ఏడాది పూర్తవుతున్న సందర్భంగా రైతులకు రేవంత్ ఇచ్చే రిటర్న్ గిఫ్ట్ ఇదేనా అని నిలదీశారు. కాంగ్రెస్ పాలనలో ఇంతకంటే దిక్కుమాలిన ఆలోచన ఇంకొకటి ఉంటదా అని విమర్శించారు. రేవంత్ ఏడాది ఏలికలో తెలంగాణ రైతుకు గోస తప్ప భరోసా లేనే లేదని



ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఎవరేంటో మరోసారి తేలిపోయిందని చెప్పారు. బీఆర్ఎస్ నినాదం, విధానం జై కిసాన్ అని, కాంగ్రెస్ పాలసీ ఎప్పటికీ నై కిసానే అని మండిపడ్డారు.

## సీఎం రేవంత్ అవగాహనా రాహిత్యం



హైదరాబాద్,నవంబర్ 11: పాలమూరు జిల్లాను కేసీఆర్ నిర్లక్ష్యం చేశారనడం సీఎం రేవంత్ రెడ్డి అవగాహనా రాహిత్యానికి నిదర్శనమని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ వందల కేసులు వేసినా కుట్రలను చేధించి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని 90 శాతం పనులు పూర్తి చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రిదని చెప్పారు. కేవలం రూ.200 కోట్లు ఇస్తే ఎత్తిపోతల పథకంలో ఎలక్ట్రికల్ పనులు ముందుకు సాగుతాయన్నారు. పాలమూరు బిడ్డగా చెప్పుకుంటున్న ముఖ్యమంత్రికి కనీసం రూ.200 కోట్లు ఇచ్చే తీరిక లేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చి 339 రోజులు గడుస్తున్నా పాలమూరు బిడ్డకు ఈ ప్రాంత ప్రాజెక్టుల మీద అర్ధగంట సమీక్ష చేసే తీరిక లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వట్టెం పంప్ హౌస్ నీట మునిగితే ప్రాజెక్టుల పరిశీలన పేరుతో పర్యటన పెట్టుకున్న కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు ఆ పంప్ హౌస్ వైపు కన్నెత్తి కూడా చూడలేదన్నారు. కనీసం సమీక్ష చేయలేదని వెల్లడించారు. కృష్ణా నీళ్లు సముద్రం పాలవుతుంటే కళ్లప్పగించి చూస్తున్నారని, మీది నిర్లక్ష్యమా.. కేసీఆర్‌ది నిర్లక్ష్యమా.. అని ప్రశ్నించారు. కేవలం 40 నుంచి 50 రోజులు పనిచేస్తే పాలమూరు ఎత్తిపోతల కింద నిర్మించిన రిజర్వాయర్లలో నీళ్లు నింపుకునే అవకాశం ఉందని, అయినా 11 నెలలుగా ప్రభుత్వం పనులను గాలికి వదిలేసిందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు మళ్లొచ్చే వానాకాలం వరకు సాగునీళ్లను కోల్పోయినట్లేనని చెప్పారు. గత 11 నెలల్లో సీఎం రేవంత్ 26 సార్లు ఢిల్లీకి, పలుమార్లు పక్క రాష్ట్రాలకు, మూడు సార్లు విదేశాలకు వెళ్లే తీరిక దొరికింది కానీ పాలమూరు ప్రాజెక్టుల గురించి చర్చించే సమయం లేదా అని ప్రశ్నించారు. మహరాష్ట్ర, కేరళ, యూపీ, ఝార?ండ్ రాష్ట్రాలలో ఎన్నికల ప్రచారానికి తిరగడానికే సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలకు సమయం సరిపోవడం లేదని ఎద్దేవా చేశారు. ఇక పాలన మీద, ప్రజల సమస్యల మీద స్పందించే సమయం ఎక్కడ ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అసలు ఏం ఒరగబెట్టారని కాళ్లలో కట్టెలు పెట్టొద్దు, అభివృద్ధికి అడ్డుపడితే మట్టి మనుషుల చెమటలో కొట్టుకుపోతారు అంటూ భారీ డైలాగులు కొడుతున్నారని మండిపడ్డారు.

## సీజేఐగా ప్రమాణ స్వీకారం చేసిన జస్టిస్ సంజీవ్ ఖన్నా



న్యూఢిల్లీ,సుప్రీంకోర్టు 51వ ప్రధాన న్యాయమూర్తి గా జస్టిస్ సంజీవ్ ఖన్నా సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఉదయం 10 గంటలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీ కాలం నిన్నటితో ముగిసిన విషయం తెలిసిందే. దీంతో తదుపరి సీజేఐగా సంజీవ్ ఖన్నా ఇవాళ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, మాజీ సీజేఐ డీవై చంద్రచూడ్, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, మనోహర్ లాల్ ఖట్టర్ తదితరులు హాజరయ్యారు. కాగా, భారత 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆరు నెలలు మాత్రమే ఉంటారు. ఆయన 2025 మే 13న పదవీ విరమణ చేస్తారు.

### పలు కీలక తీర్పుల్లో భాగస్వామి

న్యూఢిల్లీలో 1960, మే 14న జన్మించిన సంజీవ్ ఖన్నా ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన క్యాంపస్ లా సెంటర్‌లో న్యాయశాస్త్రాన్ని చదివారు. ఢిల్లీ హైకోర్టులో 2005లో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2006లో శాశ్వత జడ్జి అయ్యారు. 2019, జనవరి 18న సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతి పొందారు. సుప్రీంకోర్టు జడ్జిగా ఆయన పలు ప్రముఖ తీర్పుల్లో భాగస్వామిగా ఉన్నారు. ఎన్నికల బాండ్లను రద్దు చేయడం, ఈవీఎంలు విశ్వసనీయమైనవని ప్రకటించడం, 370 అధికరణ రద్దును సమర్థించడం, ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడం లాంటి కీలక తీర్పులు ఇచ్చిన ధర్మాసనాల్లో జస్టిస్ ఖన్నా భాగస్వామిగా ఉన్నారు.

### చంద్రచూడ్ తనదైన ముద్ర

రెండేండ్ల పాటు సీజేఐగా పనిచేసిన జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీ కాలం ఆదివారంతో ముగిసింది. అయోధ్య జన్మభూమి వివాదం, ఆర్టికల్ 370 రద్దు, స్వలింగ సంపర్కాన్ని నేరరహితం చేయడం వంటి తీర్పులలో భాగస్వామి కావడమే కాక, సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా 38 రాజ్యాంగ ధర్మాసనాలలో ప్రాతినిధ్యం వహించారు. సుప్రీంకోర్టులో 500కు పైగా తీర్పులు ఇచ్చారు. ఒక్క తీర్పులలోనే కాక, న్యాయ విభాగంలో పలు సంస్కరణలు ప్రవేశపెట్టి తనదైన ముద్ర వేశారు. ఇప్పటివరకు కళ్లకు గంతలతో ఉన్న న్యాయదేవత స్థానంలో ఒక చేతిలో త్రాసు, మరో చేతిలో రాజ్యాంగం చేతబట్టిన కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేయించారు.

## ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా

బెంగళూరు, నవంబర్ 11: కర్ణాటక ఎక్సైజ్ శాఖలో రూ. 700 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ .. ఆ ఆరోపణలను నిరూపించాలని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఓ సవాల్ విసిరారు. ఆరోపణలు నిజమని రుజువైతే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని ప్రకటించారు. నిరూపించలేకపోతే మోదీ రాజకీయాల నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. కాగా, రెండు రోజుల క్రితం మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా మోదీ మాట్లాడుతూ.. కర్ణాటక ఎక్సైజ్ శాఖలో భారీ కుంభకోణం జరిగిందని, ఆ సొమ్మును మహారాష్ట్ర, ఝార?ండ్‌లో ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ వాడుకుంటోందని ఆరోపించారు. 'ఎక్కడ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే.. ఆ రాష్ట్రం కాంగ్రెస్ రాజ కుటుంబానికి డబ్బులు అందించే ఏటీఎంగా మారిపోతుంది. ఇప్పుడు కాంగ్రెస్ రాజ కుటుంబానికి తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలు ఏటీఎంలుగా మారిపోయాయి. మహారాష్ట్రలో ఎన్నికలు జరుగుతుంటే తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ వసూళ్లకు పాల్పడుతున్నది. మహారాష్ట్రలో ఎన్నికల కోసం తెలంగాణ, కర్ణాటకలో వసూళ్లు రెట్టింపయ్యాయని ప్రజలు చెప్తున్నారు. కర్ణాటకలోని లిక్కర్ వ్యాపారుల నుంచి రూ.700 కోట్లు వసూలు చేసినట్టు ఆరోపణలు వస్తున్నాయి.' అని మోదీ ఆరోపించారు. ఈ నేపథ్యంలో మోదీ ఆరోపణలను సీఎం సిద్ధరామయ్య ఖండించారు. నిధుల దుర్వినియోగం జరగలేదని స్పష్టం చేశారు. ఈ దేశ ప్రధాని ఇంత అబద్ధాలు చెప్పడం చూసి ఆశ్చర్యపోయానన్నారు. 'మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారం చేస్తూ.. కర్ణాటక కాంగ్రెస్ ఎక్సైజ్ శాఖలో కుంభకోణానికి పాల్పడిందని మోదీ ఆరోపించారు. మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికల్లో ఖర్చుచేసేందుకు రూ.700 కోట్లు సమీకరించిందని ఆయన పేర్కొన్నారు. ఈ దేశ ప్రధాని ఇంత అబద్ధాలు చెప్పడం చూసి నేను ఆశ్చర్యపోతున్నాను. ఈరోజు నేను ప్రధానికి ఓ సవాల్ విసురుతున్నా. ఆయన చేసిన ఆరోపణలను



నిరూపిస్తే నేను రాజకీయాల నుంచి తప్పుకుంటా. నిరూపించకపోతే ఆయన పాలిటిక్స్ నుంచి తప్పుకోవాలి' అని సిద్ధరామయ్య అన్నారు. కాగా, కర్ణాటక వైన్ మర్చెంట్స్ అసోసియేషన్ ఇటీవల ఎక్సైజ్ విభాగంపై తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. మరీ ముఖ్యంగా మంత్రి ఆర్‌బీ తిమ్మాపూర్‌ను లక్ష్యంగా చేసుకుంది. లైసెన్సులు మంజూరు చేసేందుకు, ట్రాన్స్‌ఫర్ల కోసం రూ. 30 లక్షల నుంచి రూ. 70 లక్షలు వసూలు చేస్తున్నట్టు ఆరోపించింది. గత ఏడాది కాలంలో ఇలా 1000 లైసెన్సులను అక్రమంగా కేటాయించారని, ఫలితంగా రూ. 300-700 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించింది.

## రెబల్స్‌పై కాంగ్రెస్ వేటు.. 28 మంది సస్పెండ్

ముంబై:మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలోనే జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు ముందు 'పార్టీ వ్యతిరేక' కార్యకలాపాలకు పాల్పడిన రెబల్స్ పై కాంగ్రెస్ వేటు వేసింది. 28 మంది తిరుగుబాటు అభ్యర్థులను ఆరేళ్లపాటు సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఎన్నికల్లో 22 అసెంబ్లీ నియోజకవర్గాలల్లో సీటు ఆశించారు కొంతమంది నాయకులు. అయితే వారికి టికెట్ దక్కకపోవడంతో ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమి అధికారిక అభ్యర్థులపై పోటీకి సిద్ధమయ్యారు. ఇండిపెండెంట్ గా బరిలోకి దిగుతున్నారు. ఈ క్రమంలో పార్టీ అధిష్టానం ఆ నేతలను సస్పెండ్ చేసింది.ఏఐసీసీ ఇన్‌చార్జి రమేష్ చెన్నితాల ఆదేశాల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కాంగ్రెస్ తెలిపింది.



## బాసర ఆర్జీయూకేటీలో విద్యార్థిని ఆత్మహత్య

బాసర,నిర్మల్ జిల్లాలోని బాసర ఆర్జీయూకేటీలో విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం...నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌కు చెందిన స్వాతి పీయూసీ సెకండియర్ చదువుతుంది. ఈ క్రమంలో తన హాస్టల్ గదిలోకి వెళ్లిన స్వాతి ఉరి వేసుకొని

## సంపాదకీయం

మంగళవారం 12-11-2024

# యుద్ధం రాస్తున్న డైరీ...

నేను డైరీ ఎందుకు రాద్దామనుకుంటున్నాననే విషయానికి వస్తా. నాకు స్నేహితులు లేరు. నన్ను మరింత స్పష్టంగా చెప్పనియ్యి. పదమూడేళ్ల బాలిక ఈ ప్రపంచంలో పూర్తిగా ఒంటరితనం అనుభవిస్తోందంటే ఎవరూ నమ్మరుఅ ంటూ 1942 జూన్ 12న మొదలు పెట్టి, 1944 ఆగస్టు 1 వరకు 26 నెలల పాటు తనను అనాథను చేసిన యుద్ధం మిగిల్చిన ఒంటరితనాన్ని ఒక డైరీలో రాస్తుంది ఓ అనాథ. డచ్ భాషలో రాసిన ఈ డైరీ 1947లో 'ద డైరీ ఆఫ్ ఎ యంగ్ గర్ల్' పేరుతో ప్రచురితమైంది. ఇలాంటి అనాథలు రాయడానికి అవకాశంలేని విషాదగాథలు%ో% కన్నీళ్లు మిగిల్చిన జీవితాలుదిక్కుతోచని బతుకులు అనేకం. యుద్ధం, కరువు, వలసలు, సామాజిక హింస, పేదరికం, ప్రకృతి వైపరీత్యాలు, అంటువ్యాధులు వంటివి పిల్లలు అనాథలుగా మారడానికి కారణమౌతాయి. ప్రపంచవ్యాప్తంగా 18ఏళ్ల లోపు పిల్లలు 15.3 కోట్లమంది అనాథలుగా మారుతున్నారని యునిసెఫ్ వెల్లడించింది. 'ప్రపంచంలో ఎంతోమంది ఒక్క పూట తిండి కోసం ఎదురుచూస్తున్నారు. అదే సమయంలో మరెంతోమంది కన్నప్రేమను కోల్పోయి తల్లడిల్లుతున్నారు' అంటారు మదర్ థెరిసా.రెండు ప్రపంచ యుద్ధాలు ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది చిన్నారు లను అనాథలుగా మిగిల్చాయి. ఇది చరిత్ర రాసిన డైరీ. తాజాగా రష్యా- ఉక్రెయిన్ యుద్ధం మొదలై దాదాపు రెండేళ్లకుపైగా అయింది. గాజాపై ఇజ్రాయెల్ నరమేధం మొదలై ఏడాది దాటిపోయింది. ఈ దేశాల నుంచి లక్షలాది మంది వలసపోయారు. లక్షలాది జీవితాలు అతలాకుతలం అయ్యాయి. గాజాపై ఇజ్రాయెల్ దాడిలో చనిపోయినవారు కాకుండా దాదాపు 19వేలకు పైగా చిన్నారులు అనాథలయ్యారని ఐరాస పిల్లల సంస్థ (యునిసెఫ్) నివేదించింది. ప్రపంచమంతా యుద్ధం గురించి, ఆర్థిక సంక్షోభం గురించే మాట్లాడుతోంది కానీ, యుద్ధం మిగిల్చిన చిన్నారుల గురించి, వారికి యుద్ధం చేసిన గాయాల గురించి అనాథలుగా మారిన వైనం గురించి దృష్టి సారించా ల్సిన సమయం ఇది. వారి భవిష్యత్ ఏమిటో అర్థంకాని దుస్థితిలో వారున్నారు. అలాగే, కరువు, వరదలు, విపత్తులు మిగిల్చిన అనాథలు మరికొందరు. అనాథలుగా మిగిలిన వారు అనేక సవాళ్లను ఎదుర్కోవాల్సి వుంటుంది. సరైన సంరక్షణ, పేదరికం, అనారోగ్యం, చదువు లేకపోవడం, దోపిడీకి గురవడం వీరిని వేధించే ప్రధాన సమస్యలు. వీరెవరూ పుట్టుకతో అనాథలు కాదు. ఆధిపత్యం కోసం, మతవ్యాప్తి కోసం.. జాతి, భాష, ప్రాంతం వంటి వివక్షతలతో చెలరేగుతున్న యుద్ధాలు మిగిల్చిన అనాథలు వీరు. బంధువుల మధ్య పెరుగుతున్నవారు కొందరైతేఏ తోడూ లేకుండా అనాథ లుగా గడుపుతు న్నవారు మరికొందరు. ఏ కొద్దిమందో తప్ప ఎక్కువమంది జీవితాలు దారితప్పి ఆగమైపోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా 100కోట్ల మందికి పైగా చిన్నారుల జీవితాలు కడు దుర్భరంగా మారాయి. ప్రతి పదిమందిలో తొమ్మిది మంది పిల్లలు వేధింపులకు గురవుతున్నారని డబ్ల్యుహెచ్ఓ ఆందోళన వ్యక్తం చేస్తోంది.ఆండ్రూ జాక్సన్ వంటి ప్రపంచ నాయకులు, లియో టాల్‌స్టారు వంటి రచయితలు, ఆరోన్ హెర్నాండెజ్ వంటి క్రీడాకారులు, మార్లిన్ మన్రో వంటి సెలబ్రిటీలు కూడా అనాథలుగానే తమ జీవితాలను ప్రారంభించి ఉన్నత శిఖరాలను అధిరోహించారు. సంకల్పం వుంటే.. సాధించలేనిది లేదు. అనాథ పిల్లలు కూడా సమాజంలో అంతర్భాగమే. వారిని సంఘవిద్రోహ శక్తులుగా మారకుండా సమాజానికి ఉపయోగపడే విధంగా దారి చూపాల్సిన బాధ్యత ప్రభుత్వాలది. అనాథ పిల్లల చదువు, సంరక్షణ బాధ్యతను ప్రభుత్వాలు తీసుకోవాలి. 'చిట్టితల్లుల బెదురు కళ్ళలో/ చెదిరిపోతున్న నిదుర కలలు/ ప్రపంచ శాంతి కాముకులకు/ కునుకు పట్టని రాత్రుల్ని/ బహూకరిస్తున్నాయి' అంటారొక కవి. అనాథలవుతున్న పిల్లల దుస్థితిని ఈ ప్రపంచానికి తెలియజెప్పడం కోసం, తల్లిదండ్రులు లేని పిల్లలకు అవగాహన కల్పించడం కోసం, వారి హక్కులను ప్రోత్సహించడం కోసంప్రత్యేకంగా ఒక రోజును ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం నవంబర్ రెండో సోమవారం 'ప్రపంచ అనాథల దినోత్సం' నిర్వహిస్తారు. 'కూలిన ప్రతి కష్టం దగ్గర/ నిశ్శబ్దంగా కూర్చుని చూస్తాను/ మొలకలాంటిదేదైనా/ కవితని ఎత్తుకుని పైకి లేస్తుందని' అంటారు కవయిత్రి మెర్సీ మార్గరెట్. చిన్నారుల జీవితాలకు భరోసానివ్వాలి. పిల్లలులేని తల్లిదండ్రులు అనాథ బిడ్డలను దత్తత తీసుకునే సత్‌సాంప్రదాయం పరిఢవిల్లాలి. అన్నిటికీ మించి అనాథల శ్రేయస్సు కోసం సమగ్ర చట్టం తేవాలి.

# లౌకిక విధానమే దేశానికి శిరోధార్యం



న్యూఢిల్లీ,భారతదేశంలో భిన్నమతాల ఉనికి, లౌకిక రాజ్యాంగ సూత్రాల గురించి మతతత్వ రాజకీయ పార్టీలు పదే పదే అనేక విధాల చర్చలు వివాదాలు లేవనెత్తుతున్న నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం గత నెలరోజుల్లోనూ మూడుసార్లు దీనిపై సానుకూల స్పష్టతనివ్వడం స్వాగతించదగింది. గతంలో రాజ్యాంగ పీఠిక, తర్వాత యుపి మదరసాల చట్టం, తాజాగా ఆలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ %ో% మూడు కేసుల్లోనూ సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఇదే సంకేతాలు ఇచ్చారు. ఈ కేసుల తుది తీర్పులు రాలేదనుకున్నా రాజ్యాంగ నిర్దేశాలను మాత్రం వారు తేల్చిచెప్పారు. దక్షిణాదిన.. అందులోనూ తెలుగు రాష్ట్రాలలోనూ ఇటీవల కేవలం బిజెపి మాత్రమే గాక దానితో జట్టుకట్టిన జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వంటివారు కూడా లౌకిక సూత్రాల అన్వయం గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. వీటన్నిటి కారణంగా ఆరోగ్యకరంగా ఆలోచించేవారిలోనూ అనవసరమైన అనుమానాలు అవాంఛనీయమైన సందేహాలు లేవనెత్తే ప్రయత్నం జరుగుతున్నది. ఇలాటి ఆలోచనాధోరణి వున్నవారే వివిధ కారణాలతో పేర్లతో లౌకిక ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నించేందుకు పరిపరివిధాల ప్రయత్నం చేయడం నిత్యకృత్యంగా మారింది. సరిగ్గా ఈ కారణంగానే ఉద్యోగ విరమణ చేసిన సిజెఐ చంద్రచూడ్, రాబోయే సిజెఐ సంజీవ్ ఖన్నాలతో సహా లౌకిక విలువల విషయంలో సానుకూల వ్యాఖ్యలు, తీర్పులివ్వడం ఆసక్తికరమవుతున్నది. సరళీకరణతో సహా వివిధ విషయాల్లో వివాదాస్పదంగా, విమర్శాపాత్రంగా తీర్పులిచ్చిన న్యాయమూర్తులు దేశ భవిష్యత్తు రీత్యా కీలకమైన లౌకిక సూత్రాల వరకైనా గట్టిగా సమర్థించుతూ మాట్లాడటం మంచిదే. అదే సమయంలో పాలక వర్గాలు మతాల మధ్య సంబంధాలను తమ రాజకీయస్వార్థంకోసం ఉపయోగించుకునే తీరును కూడా ఈ కేసులు విదితం చేస్తాయి.

మదరసాల చట్టం

రాజ్యాంగం 30వ అధికరణం మైనార్టీ మతాల భాషల వారికి స్వంత విద్యా వికాసాల కోసం సంస్థలు స్థాపించుకునే అవకాశం ఇస్తున్నది. అయితే అక్కడ మత సామరస్యం కోసం విద్యాభివృద్ధి కోసం పాఠ్యాంశాలు వుండాలని , మతపరమైన విద్యకు అవి పీఠాలు కారాదని పేర్కొంటున్నది. ఉదాహరణకు యుపి మదరసాలు ఎన్‌సిఇఆర్‌టి సిలబస్‌ను బోధించాలని వుంది. ముస్లిం మైనారిటీల విద్యావికాసం కోసం ఏర్పాటైన మదరసాల మీద మొదటి నుంచి సంఘ పరివార్ దాడి చేస్తూనే వుంది. మరో వంక ముస్లిం మతచాందసాల బోధనకు కూడా ప్రయత్నించే శక్తులు వాటి కోణంలో అవి పనిచేస్తుంటాయి, 2004 యుపి మదరసాల చట్టం ఈ సంస్థలను నియంత్రించేందుకు కొన్ని నిబంధనలు జారీ చేసింది. వాటిని అలహాబాద్ హైకోర్టు కొట్టి వేసింది. ఈ చట్టం భారత రాజ్యాంగ మౌలిక స్వభావమైన లౌకికతత్వ వ్యతిరేకం గనక చెల్లదని పేర్కొంది. అయితే సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ ధర్మాసనం ఉద్యోగ విరమణకు ముందురోజు దీనిపై తీర్పునిస్తూ ఒక చట్టం కేవలం రాజ్యాంగ మౌలిక స్వభావానికి విరుద్ధమనే కారణంతో కొట్టివేయడం కుదరదని, అందులోని నిబంధనలు రాజ్యాంగంతో ఎలా విభేదిస్తున్నాయో చెప్పాలని అభిప్రాయపడ్డారు. ఆ కారణంతో హైకోర్టు.. మదరసా బిల్లును కొట్టివేయడం కుదరదన్నారు. అయితే అదే సమయంలో వాటిలో విద్య నాణ్యత గురించి తగు నిర్ణయాలు తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి వుంటుందని ఈ రెంటినీ వేరుగా చూడాలని స్పష్టం చేశారు. పాఠ్యాంశాలు బోధన తీరు వంటి విషయాల్లో ప్రభుత్వం జోక్యం చేసుకోవచ్చునని చెప్పారు.

లౌకికతత్వం వద్దా?


ముందుగా అక్టోబరు 24న కాబోయే సిజెఐ సంజీవ్‌ఖన్నా నాయకత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం పీఠిక నుంచి లౌకికతత్వాన్ని తొలగించాలనే కోర్కెను తప్పు పట్టింది. బిజెపి మాజీ ఎంపి సుబ్రహ్మణ్య స్వామి, అశ్విన్ ఉపాధ్యాయ తదితరులు వేసిన పిటిషన్‌ను విచారించే సందర్భంలో తీవ్ర వ్యాఖ్యలే చేసింది. లౌకికతత్వం అనేది భారత రాజ్యాంగం మౌలిక స్వభావాల్లో ఒకటి. రాజ్యాంగం ఎప్పుడూ ఈ స్వభావాన్ని ప్రతిబింబిస్తున్నదని ఈ కోర్టు అనేక తీర్పులలో చెప్పింది. సమానత్వహక్కు, రాజ్యాంగం మూడవ భాగంలో పేర్కొన్న సౌహార్దత అనే పదం, హక్కులు చూస్తే లౌకికతత్వం రాజ్యాంగ మౌలిక లక్షణమని స్పష్టంగా తెలుస్తుంది అని జస్టిస్ సంజీవ్‌ఖన్నా వ్యాఖ్యానించారు. రాజ్యాంగ పరిషత్తు చర్చలలో ఈ పదం లేదనీ, 1976లో లౌకిక తత్వం, సోషలిజం అనే పదాలను 42వ సవరణ ద్వారా చేర్చారని పిటిషనర్లు వాదించారు. అయితే రాజ్యాంగ చర్చల సమయానికి మనకు ఫ్రెంచి రాజ్యాంగ నమూనా మాత్రమే వుందని, తర్వాత కాలంలో మన స్వంత నమూనా రూపొందించు కోగలిగామని జస్టిస్ ఖన్నా వివరించారు. ఇతర హక్కులు కూడా జోడించి మనం దాన్ని సమతుల్యం చేశామన్నారు. మీరు భారత దేశం లౌకిక దేశంగా వుండాలనుకోవడం లేదా?అని ప్రశ్నించారు. దేశం లౌకిక దేశంగానే వుండాలని అయితే ఈ పదాన్ని చేర్చడాన్ని మాత్రమే తాము సవాల్ చేస్తున్నామని పిటిషనర్లలో ఒకరైన బలరాం సింగ్ తరపున హాజరైన విష్ణుశంకర్‌జైన్ వాదించారు. అయితే సామ్యవాదం, లౌకికతత్వం అనే పదాలకు మనం ఇచ్చుకున్న అర్థం వేరని న్యాయమూర్తులు జవాబిచ్చారు. సమాన అవకాశాలు, దేశంలో సంపదను సమానంగా పంపిణీ చేయడం అన్న అర్థంలో కూడా తీసుకోవచ్చని జస్టిస్ ఖన్నా అన్నారు. ఆ రెండు పదాలు మన రాజ్యాంగ మౌలిక స్వభావంలో భాగమని కోర్టులు పదే పదే ప్రకటించాయని గుర్తు చేశారు.1949 నవంబరు26న ఆమోదించిన పీఠిక ప్రకారం భారత ప్రజలు సోషలిస్టు లౌకిక రిపబ్లిక్‌గా అంగీకరించారని చెప్పడం తప్పవుతుందని స్వామి వాదించారు. వాటిని 1976లో కలిపారు గనకనే ప్రత్యేకంగా బ్రాకెట్లలో వుంచారని సమైక్యత, సమగ్రత అనే పదాలు కూడా సవరణతోనే చేర్చారని జస్టిస్ ఖన్నా చెప్పారు. ఈ కేసు విచారణ ఇంకా పూర్తి కాలేదు గానీ ముందే స్పష్టంగా చెప్పడం ద్వారా న్యాయమూర్తులు తమ ఆలోచనను వ్యక్తం చేశారనుకోవచ్చు.

ఆలీగఢ్ విశ్వవిద్యాలయం కేసు

ఇక సిజెఐ చంద్రచూడ్ ఉద్యోగ విరమణ చివరి ఘట్టంలో ఆలీగఢ్ ముస్లిం విశ్వవిద్యాలయం(ఎఎంయు) తీర్పు వెలువడింది. ఈ విశ్వవిద్యాలయం మైనార్టీ సంస్థనా కాదా అన్నదే ఇక్కడ వివాదం. బ్రిటిష్ పాలకుల హయాంలో చట్టం ద్వారా ఏర్పడింది గనక ఎఎంయు మైనార్టీ సంస్థ కాదనేది పిటిషనర్ల వాదన.ఈ కేసు దీర్ఘకాలంగా వాయిదా పడుతున్నది, చాలా చరిత్ర కూడా వుంది. స్వాతంత్ర పోరాట కాలంలో 1877లో సయ్యద్ అహ్మద్ ఖాన్ మహమ్మదన్ ఆంగ్లో ఓరియంటల్ కాలేజీ పేరిట దీనిని ఏర్పాటు చేశారు.1920లో దాన్ని కేంద్ర చట్టం పరిధిలోకి తీసుకొచ్చారు. స్వాతంత్రానంతర కాలంలో ప్రతిష్టాత్మక విద్యాలయంగా ఆలీఘఢ్ విశ్వవిద్యాలయం విస్తరించింది. అయితే ఒక కేంద్ర విశ్వవిద్యాలయాన్ని మైనార్టీ సంస్థగా పరిగణించడం చెల్లదని 1967లో సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఎస్ అజీజ్ వర్సెస్ కేంద్రం కేసులో తీర్పునిచ్చింది. ఎమర్జన్సీ ఓటమి తర్వాత తిరిగివచ్చిన ఇందిరాగాంధీ 1981లో దాన్ని మైనార్టీ విద్యాసంస్థగా ప్రకటిస్తూ సవరణ చేసింది. అయితే అదే సమయంలో అన్ని వర్గాల విద్యార్థులకు ప్రవే శం వుంటుందని ఆ చట్టం పేర్కొంది. ఈ సవరణను 2006లో అలహాబాదు హైకోర్టు కొట్టివేసింది, అప్పటి యుపిఎ ప్రభుత్వం ఈ తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేసింది. 2009లో ఎయంయు యాభై శాతం పిజి సీట్లను ముస్లింలకు రిజర్వు చేస్తూ కేంద్రం నిర్ణయించడం చర్చకు దారితీసింది. దీర్ఘకాల చరిత్ర గల కేంద్ర విశ్వవిద్యాలయంలో ఈ విధంగా మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడం సరికాదని లౌకికవాదులు భావించారు. 1967 తీర్పు ప్రకారమైతే ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్ కాలేజీ, వెల్లూరు మెడికల్ కాలేజీ వంటి చాలా మైనార్టీ సంస్థల ఉనికికి ముప్పు కలుగుతుందంటూ కూడా పిటిషన్లు దాఖలైనాయి. అయితే 2016లో మోడీ ప్రభుత్వం మైనార్టీ హోదాపై వైఖరి మార్చుకుంది. దీనిపై విచారణను సుప్రీం కోర్టు 2019లో ఏడుగురు సభ్యుల ధర్మాసనానికి అప్పగించింది. ఇప్పుడు 4-3 తేడాతో వెలువడిన తీర్పు 1967నాటి తీర్పును కొట్టివేసింది.మైనార్టీ పెద్దలు ఏర్పాటు చేసిన సంస్థ కేవలం కేంద్ర చట్టం ప్రకారం ఏర్పడిందనే కారణంతో మైనార్టీ స్వభావం కోల్పోదని తేల్చింది. మైనార్టీల హక్కులకు సంబంధి ంచిన 30వ అధికరణం లౌకిక విద్యకూ వర్తిస్తుందని తీర్పు రాసిన సిజెఐ చంద్రచూడ్ పేర్కొన్నారు.

# ట్రాఫిక్‌జామ్ వెనకున్న మతలబేమిటంటే!

బెంగళూరు,బెంగళూరులోని ఎంజీ రోడ్డులో లేదా ఢిల్లీలోని రింగ్ రోడ్డులో మీరెప్పుడైనా ట్రాఫిక్‌జామ్‌లో ఇరుక్కున్నారా? ఒకవేళ ఇరుక్కుపోయి ఉంటే.. ఆ ప్రాంతాల్లో ఎందుకు ట్రాఫిక్‌జామ్ అయిందో మీకు తెలుసా? ఆ మార్గాల్లో ఎక్కువ కార్లు తిరుగుతుండటమే అందుకు కారణం. ప్రతిఒక్కరూ సొంత వాహనంలో వెళ్తే ఇలాగే ట్రాఫిక్‌జామ్ అవుతుంది కదా! 15 నిమిషాల్లో చేరుకోవాల్సిన గమ్యానికి గంట సేపు ప్రయాణించాల్సి వస్తుంది.ఒకరు లేదా ఇద్దరు మాత్రమే ప్రయాణించే కారుకు ఎంత జాగ అవసరమవుతుందో ఒక్కసారి ఆలోచించండి. అదే జాగలో పట్టే బస్సు లేదా రైలు బోగిలో ఎంతోమంది ప్రయాణించవచ్చు. సొంత కార్లున్న ప్రతిఒక్కరూ వాటికి బదులు బస్సులను ఆశ్రయించినట్టు ఒక్కసారి ఊహించుకోండి. మన రోడ్లపై ప్రయాణం సాఫీగా సాగుతుంది కదా. ఆ బస్సులు ఎలక్ట్రికలో, హైబ్రిడో లేదా ఇతర హరిత ఇంధనంతో నడిచేవి అయితే, కాలుష్యం కూడా చాలా త్వరగా తగ్గిపోతుంది.మన దేశంలోని ఢిల్లీ, ముంబై, బెంగళూరు నగరాలు ఆర్థిక కార్యకలాపాలకే కాదు, అర్బనైజేషన్‌కు కూడా ప్రసిద్ధి. అధిక జనాభా, ట్రాఫిక్‌జామ్, అర్బనైజేషన్ వల్ల కలిగే ఇబ్బందులకు ఈ నగరాలు ప్రతీతి. వీటిని అధిగమించేందుకు వివిధ ప్రతిపాదనలు, కార్యక్రమాలు ఉన్నప్పటికీ ఈ నగరాలు ఎప్పుడూ రద్దీగానే కనిపిస్తాయి. ప్రజా రవాణాను మెరుగుపరచడం, మెట్రో సేవలను మరింతగా విస్తరించడం లాంటి చర్యల ద్వారా కార్ల రద్దీని కొంతమేరకు తగ్గించవచ్చు. వాటికితోడు క్యాబ్‌లు, ఆటో రిక్షాలు ఉండనే ఉన్నాయి. అయినప్పటికీ చాలామంది సొంత వాహనాల్లో వెళ్లేందుకే ఇష్టపడతారు.రద్దీ ప్రదేశాల్లో కార్లకు అనుమతి నిరాకరించడం, పార్కింగ్ రుసుములను పెంచడం లాంటి చర్యల ద్వారా కార్ల వాడకాన్ని, తద్వారా ట్రాఫిక్‌ను నియంత్రించవచ్చు. కానీ, ప్రభుత్వాలు అలా చేయడం లేదు. అందుకు విరుద్ధంగా కార్ల కొనుగోళ్లను ప్రోత్సహిస్తున్నాయి. ఎందుకంటే, మన దేశంలో జరిగే కార్ల కొనుగోళ్లలో ఈ మూడు నగరాల వాటా చాలా ఎక్కువ. సుమారు 30-35 శాతం కార్లు ఈ నగరాల్లోనే అమ్ముడవుతున్నట్టు ఒక అంచనా. కార్ల వల్ల ట్రాఫిక్, కాలుష్యం లాంటి సమస్యలు ఉన్నప్పటికీ, అవి ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తున్నాయని చెప్పడంలో ఎలాంటి సంశయం అక్కర్లేదు.ఒకవేళ ప్రజా రవాణా మెరుగైతే యథావిధిగా కార్ల కొనుగోళ్లు తగ్గిపోతాయి. ప్రజలు కొత్త కార్లను చాలా తక్కువ సంఖ్యలో కొనుగోలు



చేస్తారు. ఇప్పటికే కార్లున్న వారు వాటిని మితంగా వాడతారు. అయితే, ఇది ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. భారతీయ ఆటోమొబైల్ పరిశ్రమ చాలా పెద్దది. దేశ జీడీపీలో ఈ రంగం వాటా సుమారు 7 శాతం. అంతేకాదు, లక్షల మందికి ఈ రంగం ఉపాధి కల్పిస్తున్నది. ఆటోమొబైల్ ఇండస్ట్రీ అంటే ఒక్క కార్లకు సంబంధించినది మాత్రమే కాదు. తయారీదారులు, డీలర్‌షిప్‌లు, సర్వీస్ సెంటర్లు, అనుబంధ పరిశ్రమలు ఇలా అనేకం అందులో భాగం. ఒక్కసారిగా కార్ల కొనుగోళ్లు పడిపోతే.. ఈ మొత్తం చైన్ సిస్టమ్ దెబ్బతింటుంది. పెట్టుబడులు తగ్గిపోతాయి. అది లేఆఫ్‌లకు దారితీస్తుంది. చివరికి పరిశ్రమలు మూతబడతాయి. ఆటోమొబైల్ రంగం ప్రత్యక్షంగా 20 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నది. అంతేకాదు, దానిపై ఆధారపడి పరోక్షంగా లక్షల మంది ఉపాధి పొందుతున్నారు. వీరంతా రోడ్డున పడతారు. అంతకుమించి 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యం నీరుగారిపోతుంది.పన్నులు, డ్యూటీలు, ఇతరత్రా రూపంలో ఆటోమొబైల్ రంగం నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు భారీగా ఆదాయం వస్తున్నది. వాహనాలపై జీఎస్టీ, రోడ్ ట్యాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజులు, ఇంధనంపై ఎక్సైజ్ డ్యూటీల రూపంలో ఈ ఆదాయం ప్రభుత్వాలకు సమకూరుతున్నది. ఒక్కసారిగా కార్ల కొనుగోళ్లు పడిపోతే.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయం గణనీయంగా పడిపోతుంది. అది మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అమలుపై ప్రభావం చూపుతుంది. అందుకే బస్సు, మెట్రో లాంటి ప్రజా రవాణాను ప్రభుత్వాలు కొంతమేరకే అభివృద్ధి చేస్తాయే తప్ప, మనం కార్లు కొనడం మానేసేంత గొప్పగా మెరుగుపరచవు.

# బంగ్లాదేశ్‌లో మైనార్టీ హిందువుల రక్షణ

న్యూఢిల్లీ,బంగ్లాదేశ్ హిందువుల పరిస్థితులపై ప్రభుత్వం, ఇక్కడి విపక్ష నేతలు పెద్దగా స్పందించడం లేదు. అక్కడ హిందువుల తమపై దాడులకు నిరసనగా ఇటీవల వరుసగా ర్యాలీలతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారత్‌లో చీమ చిటుక్కుమన్నా మైనార్టీల గురించి ప్రస్తావించే ప్రపంచ దేశాలు, కమ్యూనిస్టులు కూడా స్పందించడం లేదు. బంగ్లాదేశ్ లో ఇటీవల హింసాత్మక ఘటనలకు బలైన వారి చిత్రాలు హృదయ విదారకంగా ఉన్నాయన్నారు. బంగ్లాదేశ్ కమ్యూనిస్ట్ పార్టీ నాయకుడు ప్రదీప్ భౌమిక్‌ను పగటి వెలుగులో క్రూరంగా హ్యాకింగ్ చేయడం నుంచి హిందూ దేవాలయాలను ధ్వంసం చేయడం వరకు మైనారిటీలను దారుణంగా చంపడం, హిందూ మైనారిటీలపై క్రైస్తవులు, బౌద్ధులపై హింసను లక్ష్యంగా చేసుకోవడం వరకు,అహ్మదీయులు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నారన్నారు. బంగ్లాదేశ్‌లో తక్షణ అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. శాంతి భద్రతలను పునరుద్ధరించాలని బంగ్లాదేశ్ ప్రభుత్వానికి హెచ్చరికలు చేయాలి. బంగ్లాదేశ్‌లోని మైనారిటీలు, హిందువులందరికీ భద్రత, భద్రతతో పాటు స్థిరత్వం కోసం భారత్ ఒత్తిడి పెంచాలి. బంగ్లాదేశ్‌లో హిందువుల ఆలయాలు, ఇళ్లు, వ్యాపార సంస్థలపై దాడిని నిరసిస్తూ ఢాకా, తదితర ప్రాంతాల్లో వేలాదిమంది హిందువులు ఆందోళనలు నిర్వహించారు. మైనారిటీలను వేధిస్తున్నవారిపై విచారణ వేగవంతానికి ప్రత్యేక ట్రైబ్యునళ్లను ఏర్పాటు చేయాలని, పార్లమెంటులో 10 శాతం సీట్లను మైనారిటీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. మరోవైపు బంగ్లాదేశ్‌లో హిందువులపై హింసాత్మక దాడులు పెరగడాన్ని నిరసిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వెల్లువెత్తాయి. అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వివిధ మానవహక్కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం వద్ద కూడా ఆందోళన నిర్వహించారు. కాగా, దేశంలో మైనారిటీలపై జరుగుతున్న దాడుల్ని బంగ్లాదేశ్ తాత్కాలిక నేత మొహమ్మద్ యూనస్ ఖండించారు. హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులను కాపాడవలసిందిగా యువతను కోరారు.

# అసెంబ్లీకి హాజరు కావాలి..

కడప,జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి హాజరు కావాలి లేదా రాజీనామా అన్నా చేయాలని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి అధ్యక్షుడు, పులివెందుల శాసనసభ్యుడు జగన్ రెడ్డి, ఆ పార్టీ శాసన సభ్యులు ఈ నెల 11వ తేదీ నుంచి జరగబోవు అసెంబ్లీ బ్జడెట్ సమావేశాలకు హాజరు కాకూడదని, బహిష్కరించాలని నిర్ణయించడం శోచనీయం, దురదృష్టకరమని అన్నారు. ఈ చర్య ప్రజాస్వామ్య దేవాలయం అయిన అసెంబ్లీని అవమాన పరచడమే అవుతుందన్నారు. రాష్ట్రప్రజలకు, పులివెందుల, తదితర అసెంబ్లీల ప్రజలకు అన్యాయం, మోసం చేయదం అవుతుందన్నారు. సూపర్ 6 హామీల అమలు, ఉచిత ఇసుక, బెల్టు షాపులు, శాంతి భద్రతలు, డయేరియా ఇలా అనేక సమస్యలు ఉన్నాయి. వీటిమీద అసెంబ్లీలో చర్చించకుండా పారిపోవడం సిగ్గుచేటు. ఇది పిరికిపంద చర్య అన్నారు. సెల్ఫ్ గోల్ కొట్టుకోవడమే ఇది అన్నారు. ప్రతిపక్ష హోదా ఇవ్వని కారణంగా హాజరు కావడం లేదని చెప్పడం హాస్యాస్పదం అన్నారు. తాటిచెట్టు ఎందుకు ఎక్కావంటే దూడ గడ్డికోసం అన్నట్లుంది ఆయన తెలిపారు. ప్రతిపక్ష నాయకునీ హోదా ఇవ్వాలంటే అసెంబ్లీ మొత్తం సభ్యుల్లో 10 శాతం శాసన సభ్యులు వుండాలి. అంటే 18 మంది ఉండాలి. కానీ వైకాపాకు 11 మందే ఉన్నారు అని తెలిపారు. 2014లో, 2019లో లోక్ సభలో కాంగ్రెస్ కు ప్రతిపక్ష హోదా దక్కలేదు అని అన్నారు. ఆ గట్టు నుంటావా నాగన్న,ఈ గట్టు నుంటావా అన్నట్లు జగన్ కు, ఆ పార్టీ ఎమ్మెల్యేలకు రెండే మార్గాలు. ఒకటి అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడం, లేదా రాజీనామా చేయడం. తేల్చుకోవాలని తులసి రెడ్డి సవాల్ విసిరారు. విలేకరుల సమావేశంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు అఫ్జల్ ఖాన్, మాజీ పిసిసి ఉపాధ్యక్షులు బండి జకరయ్య, మాజీ పీసీసీ కార్యదర్శి అబ్దుల్ సత్తార్, శ్యామలమ్మ, సిరాజుద్దీన్, మైనుద్దీన్, కదిరి ప్రసాద్ గౌడ్, సంజయ్ కాంత, మహబూబ్ బాషా, శీలం గంగయ్య పాల్గొన్నారు.

# పోలీస్ వ్యవస్థను బెదిరిస్తున్న జగన్

అమరావతి, పోలీసులను మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి బెదిరిస్తున్నారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, వారి కుటుంబసభ్యులపై సోషల్ మీడియాలో వికృత పోస్టులు పెడుతున్న వారిని ఆయన సమర్థిస్తున్నారని ధ్వజమెత్తారు. అసభ్యకరంగా పోస్టులు పెట్టిన వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులను పోలీసులు అరెస్టు చేస్తే వారిపై ప్రతీకారం తీర్చుకుంటామనేలా జగన్ మాటలు ఉన్నాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జనసేన కార్పరేషన్ ఛైర్మన్లతో నిర్వహించిన సమావేశంలో ఫ్యాన్ పార్టీ అధినేతపై పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ' ఏపీ పోలీస్ వ్యవస్థను మాజీ సీఎం జగన్ బెదిరిస్తున్నారు. గత ముఖ్యమంత్రి ఇటీవల మీడియా సమావేశంలో పోలీసులను బెదిరిస్తున్న తీరును మనమంతా చూశాం. తమను అరెస్టులు చేస్తే సప్త సముద్రాలు దాటి వచ్చి పగ తీర్చుకుంటామన్నట్లు మాట్లాడుతున్నారు. ఇది కచ్చితంగా పోలీస్ వ్యవస్థను బెదిరించడమే. సోషల్ మీడియాలోనైనా, మీడియా ముఖంగానైనా పద్ధతిగా మాట్లాడటం నేర్చుకోవాలి. మీరు( జనసేన కార్పరేషన్ ఛైర్మన్లు) మాత్రం ఇష్టానుసారం స్జబెక్టు లేకుండా వారిలా మాట్లాడొద్దు. ప్రజలకు సేవ చేసేందుకు వచ్చిన అవకాశాన్ని చక్కగా వినియోగించుకోవాలి. ఎక్కడా మాట మీరకుండా ముందుకు వెళ్లండి. వైసీపీ నేతలు పాలసీలపై మాట్లాడరు, కేవలం వివాదాలే కావాలి. మీరు మాత్రం పాలసీల మీద, పాలసీలపైనే చర్చలు చేయండి. అంతేగాని తప్పుడు వ్యాఖ్యలు చేయె?ద్దు. ముఖ్యంగా ఇళ్లల్లో ఉన్న మహిళలపై ఎలాంటి వ్యాఖ్యలు చేయె?ద్దు. స్జబెక్టుపై చాలా బలంగా మాట్లాడండి. ఏ సమస్య ఉన్నా నా పేషీ దృష్టికి తీసుకురండి. ఆ సమస్య పరిష్కారం అయ్యేలా తప్పనిసరిగా కృషి చేద్దాం. వైసీపీ నేతల్లా నీచంగా మాట్లాడాల్సిన అవసరం మనకు లేదు. ప్రతి ఒక్కరూ హుందాగా వ్యవహరించండి. తప్పు చేసిన వారిని నాయకుడే సమర్థిస్తుంటే నేతలు, కార్యకర్తలు అలా కాక ఇంకెలా తయారవుతారు. నాయకుడు అనే వాడు తప్పు చేసింది తమ వారే అయినా శిక్షించాలి. అలా కాకుండా వారే ప్రోత్సహిస్తే అంతకు మించిన దారుణం మరొకటి ఉండదు' అని అన్నారు

# కలిసొచ్చే పార్టీలతో దోస్తీకి సిద్ధం

చెన్నై,రాష్ట్ర అసెంబ్లీకి 2026లో జరుగనున్న ఎన్నికల్లో భావసారూప్యత కలిగిన పార్టీలతో చేతులు కలిపేందుకు తమిళగ వెట్రి కళగం (టీవీకే) సిద్ధమైంది. ఈ మేరకు ఆ పార్టీ అధినేత విజయ్ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అగ్రనటుడిగా రాణిస్తున్న విజయ్ ప్రారంభించిన టీవీకే తొలి మహానాడు ఇటీవల విల్లుపురం జిల్లా విక్రవాండిలో విజయవంతంగా జరిగిన విషయం తెలిసిందే. ఈ మహానాడులో రాష్ట్రంలో అధికారంలో ఉన్న డీఎంకే, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ లను విజయ్ తీవ్రంగా విమర్శించారు. దానికి ఈ రెండు పార్టీల నేతలు ఖండించారు. ఈ నేపథ్యంలో 2026లో రాష్ట్ర అసెంబ్లీకి జరుగబోయే ఎన్నికలకు అధికార డీఎంకే, ప్రతిపక్ష అన్నాడీఎంకే సహా అన్ని పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఎన్నికలకు 15 నెలల గడువున్నప్పటికీ, కూటమిపై దృష్టి సారించిన పార్టీలు ప్రజాదరణ పొందిన పార్టీలతో పొత్తు కుదుర్చుకొనే ప్రయత్నాల్లో దిగాయి. పార్టీ తొలి మహానాడులో ప్రసంగించిన విజయ్.. అసెంబ్లీ ఎన్నికల్లో తమ నాయకత్వాన్ని అంగీకరించే పార్టీలతో దోస్తీ కడతానని వెల్లడించిన విషయం తెలిసిందే. అంతేకాకుండా అధికారంలో కూడా మిత్రపక్షాలకు భాగస్వామ్యం కల్పిస్తామని ప్రకటించారు. ఈ ప్రకటనతో విజయ్‌తో పొత్తు కుదుర్చుకొనేందుకు కొన్ని పార్టీలు నిర్ణయం తీసుకున్నప్పటికీ, దీనిపై బహిరంగ ప్రకటన చేయలేదు. ఇదిలా ఉండగా, టీవీకే ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర పార్టీల నాయకత్వం కింద పనిచేసేందుకు ఇష్టపడదని, తమ సిద్ధాంతాలకు కట్టుబడి తమ నాయకత్వాన్ని అంగీకరించే పార్టీలతోనే విజయ్ పొత్తు కుదుర్చుకుంటారని టీవీకే సీనియర్లు చెబుతున్నారు.

ఇక్కడ మీకేం పని..?

నల్లగొండ, నాగార్జునసాగర్ డ్యామ్ వద్ద రీడింగ్ విషయంలో ఇరు రాష్ట్రాల అధికారుల మధ్య వివాదం చెలరేగింది. శనివారం ఉదయం సాగర్ కుడి కాలువ వాటర్ లెవల్స్ తీసుకోవడానికి తెలంగాణ అధికారులు వెళ్లారు. దీంతో ఆంధ్ర అధికారులు వారిని అడ్డుకుని.. ఇక్కడ మీకేం పని అంటూ నిలదీశారు. నీటి విడుదలకు సంబంధించిన లెక్కలు చేప్పేది లేదని, రీడింగ్ తీయొద్దంటూ అడ్డుకున్నారు. మీరు ఎవరికైనా చెప్పుకోండని బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో విషయాన్ని తెలంగాణ ఇరిగేషన్ అధికారులకు, కేఆర్ఎంబీ సమాచార గ్రూపులతో పాటు అధికారులకు నాగార్జునసాగర్ డ్యాం నిర్వహణ ఇరిగేషన్ సిబ్బంది సమాచారం అందించారు. దీంతో ఇరు రాష్ట్రాల అధికారులను కేఆర్ఎంబీ అధికారులు సర్ధిచెప్పారు. గతేడాది నవంబర్‌లో నాగార్జున సాగర్ డ్యామ్‌పై తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పాడిన విషయం తెలిసిందే. ఇరు రాష్ట్రాల మధ్య జలవివాదం తలెత్తడంతో ఏపీ, తెలంగాణ పోలీసులు డ్యామ్‌పై పెద్దఎత్తున మోహరించారు. డ్యాప్‌పై కంచెలు వేసి ఇరువైపులా భారీగా బలగాలను దించడంతో యుద్ధవాతావరణం నెలకొన్నది. సరిగ్గా ఏడాది తర్వాత మళ్లీ నవంబర్‌లోనే ఇరు రాష్ట్రాల మధ్య వివాదం చెలరేగడం విశేషం.

# హ్యాపీగా లేరా ?

అమరావతి,ఏపీలో టీడీపీ కూటమిలో అత్యంత కీలకమైన పదవిలో ఉన్నారు జనసేన అధినేత పవన్ కళ్యాణ్. ఆయన ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు. ప్రభుత్వం ఏర్పడి అయిదు నెలలు అయింది. ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు పవన్ ని ఎంతో గౌరవంగా చూసుకుంటారు. కేంద్ర ప్రభుత్వాన్ని నడిపిస్తున్న బీజేపీ పెద్దలు పవన్ ని తమ సన్నిహితుడిగా భావిస్తారు.ఇలా దేశంలో చూసినా ఏపీలో చూసినా పవన్ రాజకీయంగా అధికారికంగా అత్యంత బలవంతుడుగా ఉన్నారు. ఆయన తలచుకోవాలే కానీ ఆయన మాట చలామణీ అయి తీరుతున్న సందర్భం ఇది. ఇలా విశేషంగా అధికారాలు కలిగి ఉండి పవన్ గత అయిదు నెలల పాలనలో హ్యాపీగా లేరా. మరీ ముఖ్యంగా సొంత నియోజకవర్గం పిఠాపురంలో ఆయన పర్యటించినపుడు ఏపీలో లా అండ్ ఆర్డర్ విషయంలో తన మనసులోని భావాలను కుండబద్దలు కొట్టేశారు.హోం శాఖ పనితీరు మార్చుకోవాలని సూచించారు. లేదా తానే ఆ పదవిలోకి వస్తాను అని కూడా ఒక బలమైన సంకేతాలు పంపించారు. ఈ నేపథ్యంలో డీజీపీ మీడియా ముందుకు వచ్చి వివరణ ఇచ్చారు. హోం మంత్రి వంగలపూడి ఒకటికి మూడు సార్లు మీడియా ముందుకు వచ్చి ఇది ప్రజా ప్రభుత్వం పవన్ చేసిన సూచనలను అన్నీ పాజిటివ్ గా తీసుకుంటామని ఏపీలో పకడ్బందీగా లా అండ్ ఆర్డర్ ని నిర్వహిస్తామని కూడా ప్రకటించారు.అంతే కాదు పవన్ తో హోం మంత్రి అనిత భేటీ అయి అన్ని విషయాలూ చర్చించారు. వాటిని సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. అలాగే మీడియా ముఖంగానూ చెప్పారు. ఇక పవన్ ఏ విధంగా ఏపీలో హోం శాఖ పనితీరుని చూడాలని అనుకుంటున్నారో ఆయన చెప్పినట్లుగానే అన్నీ అమలు చేస్తామని కూడా పేర్కొన్నారని అంటున్నారు.ఇక టీడీపీ కూటమి ప్రభుత్వం మీద అలాగే మెగా ఫ్యామిలీ మెంబర్స్ మీద ఇలా చాలా మందిని వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్న వారి మీద కఠిన చర్యలకు ప్రభుత్వం దిగింది. వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులను కూడా వరసబెట్టి అరెస్ట్ చేస్తోంది.అయితే వారిని అరెస్ట్ చేసినా నాన్ బెయిల్ బుల్ కేసులు పెట్టకుండా బెయిల్ వచ్చేలా కేసులు పెడుతున్నారు. దాంతో వారు అరెస్ట్ అయినా బయటకు వచ్చేస్తున్నారు. దీని వల్ల ఏమి లాభం అన్న చర్చ అయితే వస్తోంది. మరో వైపు చూస్తే కనుక కఠినమైన శిక్షలు వారికి వేస్తే తప్ప ఈ ఆగడాలు అగవని అంటున్నారు.ఆ విధంగా చేయాలని పవన్ కళ్యాణ్ కోరుకుంటున్నారు. కానీ ప్రస్తుతం ఉన్న చట్టాల మేరకు అంతే జరుగుతోంది. దాంతోనే పవన్ ఈ రకమైన చర్యల పట్ల అంతగా హ్యాపీగా లేరు అన్న చర్చ అయితే నడుస్తోంది. అయితే పవన్ కోరుకున్నట్లుగా సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని అసభ్య పదజాలంతో మాట్లాడేవారిని పట్టుకుని కఠిన దండన విధించాలీ అంటే కొత్తగా చట్టాలను తీసుకుని రావాల్సి ఉంటుంది.ఆ విధంగా చేస్తామని కూడా కూటమి ప్రభుత్వం చెబుతోంది. అదే జరిగితే కచ్చితంగా నాన్ బెయిల్ బుల్ కేసులు పడతాయి. మరి అంతవరకూ పవన్ హ్యాపీగా ఉండగలరా అంటే ఏమో అన్నదే జవాబుగా వస్తోంది. మొత్తానికి పవన్ లో ఆవేశాన్ని ఏపీ అంతా చూసింది. కానీ హోం శాఖ పరిధిలో తీసుకుంటున్న చర్యలు మాత్రం ఆయనకు పూర్తి సంతృప్తిని ఇస్తున్నాయా అంటే పవన్ కళ్యాణ్ పూర్తి సంతోషంగా లేరు అని గ్రామాలలో అనుకుంటున్నారు అని చెబుతున్నారు. మొత్తానికి పవన్ అయితే ఆగ్రహంతో ఉన్నారా అంటే ఏమో రానున్న రోజులలో జరిగే పరిణామాలే దానికి జవాబు చెప్పాల్సి ఉంటుంది అని అంటున్నారు.

## బీసీలకు అగ్ర తాంబూలం

అమరావతి,నామినేటెడ్ పదవుల రెండో జాబితా విడుదలైంది. శనివారం ఉదయం నామినేటెడ్ పదవుల సెకెండ్ జాబితాను ప్రభుత్వం విడుదల చేసింది. మొత్తం 59 మందితో నామినేటెడ్ పోస్టులను విడుదల చేస్తూ కూటమి సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. నామినేటెడ్ పదవుల జాబితాలో బీసీలకు అగ్రతాంబూలం అందింది. అలాగే పార్టీ కోసం పని చేసిన వారికి గుర్తింపు లభించింది. గత ఎన్నికలలో సీట్లను త్యాగం చేసిన వారికీ ఈ జాబితాలో ప్రాధాన్యత లభించింది.

# పేదల తిరుపతి కురుమూర్తి స్వామి.. నెల రోజులపాటు ఉత్సవాలు

హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లాలోని చిన్నచింతకుంట మండలం అమ్మాపురం వెళ్తున్నారు. పేదల తిరుపతిగా పేరుంగాంచిన కురుమూర్తి జాతరకు హాజరవుతారు. కాగా, మహబూబ్ నగర్ జిల్లాలో కురుమూర్తి జాతర ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. ఈ జాతర దాదాపు నెల రోజులపాటు జరుగుతుంది. కురుమూర్తి జాతరలో "ఉద్దాలు"(ఉద్దాలోత్సవం) అనే ఉత్సవం వైభవంగా జరుపుతారు. తెలంగాణ తిరుపతి, పేదల తిరుపతిగా కురుమూర్తి జాతరకు పేరుంది.

కార్తీక మాసంలో ప్రారంభం..

తెలంగాణ రాష్ట్రంలో కార్తీక మాసంలో ఏటా జరిగే జాతరల్లో 'కురుమూర్తి' జాతర ఒకటి. లక్షలాది సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం అమ్మాపూర్ సమీపంలో సప్తగిరుల మధ్య ఈ ఆలయం కొలువై ఉంది. దీపావళి సందర్భంగా (అక్టోబర్ 31న) కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరిగింది. నవంబర్ 2వ తేదీ నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. 2వ తేదీన ధ్వజారోహనం, అష్టోత్తర శతాభిషేకం, స్వామి కళ్యాణం, మయూర వాహన సేవ నిర్వహించారు. 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు పలు సేవలు జరిగాయి. ఇక 10వ తేదీన అవభృత మంగళనీరాజనం నిర్వహిస్తారు. సుమారు నెల రోజుల పాటు ఈ ఉత్సవాలు కొనసాగనున్నాయి. కురుమూర్తిలో కొలువైన వేంకటేశ్వరుడు.. కురుమూర్తి రాయుడిగా పూజలందుకుంటాడు. ఈ జాతరకు సంబంధించిన పలు ఆసక్తికరమైన విషయాలను చదివి తెలుసుకుందాం..

జాతరలో కార్యక్రమాలు

15న ప్రత్యేక పూజలతోపాటు హంసవాహన సేవ కార్యక్రమాలు

16న ఉదయం 8గంటల నుంచే పూజా కార్యక్రమాల తోపాటు శేషవాహన సేవ

17న ప్రత్యేక పూజలు, గజ వాహన సేవ

18న స్వామి వారికి స్వర్ణభరణములతో అలంకార ఉత్సవం, రాత్రికి అశ్వవాహన సేవ

19వ తేదీన ఉద్దాల ఉత్సవము, హనుమద్వాహన సేవ, గరరుడ వాహన సేవ

20న ఉదయం 8గంటల ఆవాహిత దేవతాపూజలు, హోమాదులు, శ్రీపుష్పయాగము, శాత్తుమురై తదితర ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఉంటాయి.

21న ఉదయం 9గంటలకు అవబృదము శాత్తుమురై, మంగళ నీరాజనముతో ప్రత్యేక పూజలు.

29న ఉదయం 9.45గంటలకు స్వామి వారి అలంకారం

కురుమూర్తి జాతర - ప్రధానమైన విషయాలు..

- మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం అమ్మాపూర్ సమీపంలో సప్తగిరుల (శేషాద్రి,ఏకాద్రి, కోటాద్రి, ఘనాద్రి, భల్లూకాద్రి,పతగాద్రి,దేవతాద్రి) మధ్య కురుమూర్తి ఆలయం కొలువుదీరి ఉంది.
- ప్రతి ఏడాది ఇక్కడ జాతర జరుగుతుంది. ఈ ఏడాది ఉత్సవాలు నవంబర్ 2వ తేదీ నుంచి ప్రారంభమయ్యాయి. నెలరోజుల పాటు జరుగుతాయి.
- ఆధ్యాత్మిక శోభతో కురుమూర్తిలో 7 గుట్టలు దర్శనమిస్తాయి. ఈ కార్తీకమాసంలో జాతర సందర్భంగా ఇక్కడ గట్టు కొనభాగాన వెలిగించే దీపం అత్యంత మహిమాన్వితంతో చూస్తారు. చుట్టుపక్కల గ్రామాల వరకు ఈ దీపం వెలుగు కనిపిస్తుంది.
- ఉత్సవాల్లో ప్రధానఘట్టమైన స్వామివారి కళ్యాణోత్సవం. అలంకారోత్సవం నవంబర్ 6వ తేదీన నిర్వహిస్తారు. 8వ తేదీన ఉద్దాలోత్సవం ఉంటుంది.



ఈ ఉద్దాలోత్సవం రోజున 4 నుంచి 5 లక్షల మంది వరకు భక్తులు తరలివస్తారని అంచనా. ఇందుకోసం భారీగా ఏర్పాట్లు చేశారు.

- ఈ ఉద్దాల ఉత్సవంలో స్వామివారి పాదుకలను కొత్త చేటలో ఉంచి ఉద్దాల మండపం వద్దకు తీసుకువస్తారు. స్వామివారికి ఉద్దేశించిన పాదుకలను ఉద్దాలు అనడం ఆనవాయితీ. కురుమూర్తి ఆలయంతో ఎరుకల, మేదరి కులస్తులకు, దళితులకు విడదీయరాని అనుబంధం ఉంటుంది.
- పల్లమర్రి గ్రామానికి చెందిన మేదర కులస్తులు ప్రత్యేక చాటను తయారు చేస్తారు. దీపావళి అమావాస్య రోజు చాట తయారీ ప్రారంభించి ఉత్సవం నాటికి పూర్తి చేసి దళితులకు భక్తి శ్రద్దలతో అందజేస్తారు. వడ్డేమాన్ గ్రామంలో దళితుల సమక్షంలో ఆవు చర్మంతో స్వామి వారి పాదుకలను దళితులే తయారు చేస్తారు.
- దీపావళి అమావాస్య రోజు నుంచి వారం రోజుల పాటు నియమ నిష్టలతో ఉపావాస దీక్షలతో ఉద్దాలు తయారు చేస్తారు. ఉత్సవాల సమయానికి చేటలో పాదుకలు ఉంచి ఊరేగింపుగా కురుమూర్తి దేవస్థానానికి తీసుకెళ్తారు.
- ఉద్దాల మండపంలో దళితులే అర్చకులుగా కొనసాగుతుంటారు. ఈ ఉద్దాల విషయంలో అనేక అభిప్రాయాలు ఉన్నాయి.
- కురుమూర్తి స్వామి సన్నిధిలోని మరో ఆచారం ఉంది. అదే 'తలియకుండ' ఆచారం. ఇది మట్టికుండ అని కూడా అంటారు. అప్పంపల్లికి చెందిన కుమ్మరులు ప్రత్యేకంగా ఈ కుండని నియమ నిష్ఠలతో తయారుచేస్తారు. అనుకున్న సమయానికి 'తలియకుండ' ను ఆలయ లాంఛనాలతో ఉద్దాల మండపం వద్దకు చేరుస్తారు.
- కురుమూర్తి అసలు పేరు 'కురుమతి' అని పండితులు పేర్కొంటున్నారు. కురు అనగా ' చేయుట ' అని, మతి అనగా 'తలుచుట 'అని అర్థం. అంటే ఏది కోరినా చేసి పెట్టే తలంపు ఈ క్షేత్రానికి ఉందని భావిస్తారు. మొత్తానికి కాల క్రమంలో కురుమతి%*% కురుమూర్తిగా మారిపోయిందని పండితులు చెబుతుంటారు.
- 1968లో కురుమూర్తి ఆలయం దేవాదాయ శాఖలో విలీనమైంది. ఫలితంగా 1976 నుంచి ఆభరణాలను ఆత్మకూరు బ్యాంకులోని ప్రత్యేక లాకర్‌లో భద్రపరుస్తున్నారు. ఉత్సవాల సందర్భంగా నేటికి ముక్కెర వంశస్థులు విచ్చేసి ఆభరణాల అలంకరణోత్సవంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు.
- కురుమూర్తి స్వామి మహిమలు గురించి అనేక కథనాలు జనుల నోళ్లల్లో వినబడుతుంటాయి. వివిధ నమ్మకాలను భక్తులు పాటిస్తుంటారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారిని హంస వాహనంపై ఊరేగిస్తారు.
- కురుమూర్తి జాతర ఉత్సవాలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు కర్నాటక, మహారాష్ట్ర నుంచి లక్షలాదిగా భక్తులు తరలివస్తారు. భక్తుల సౌకర్యం కోసం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు.
- హైదరాబాద్ నుంచి ఆర్టీసీ బస్సులు కూడా అందుబాటులో ఉన్నాయి. ఈ మేరకు తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఎంజీబీఎస్ నుంచి ఆరాంఘర్, మహబూబ్‌నగర్ మీదుగా జాతరకు బస్సులు నడుపుతున్నారు. ఈ స్పెషల్ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్‌ను కల్పిస్తున్నారు. టికెట్ల బుకింగ్ కోసం http://tgsrtcbus.in వెబ్ సైట్‌ను సంప్రదించవచ్చు.

# మూసీ పునర్జీవనం, ఎస్టీపీలు కాదు..టీపీలు కావాలి




సీమురేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్టీపీ):దీనినే వ్యర్థ జల శుద్ధి కేంద్రం అనికూడా అంటారు. గృహ, వాణిజ్య ఇతురత్రా వచ్చే (పారిశ్రామిక కాకుండా) వచ్చే వ్యర్థ జలాలను ఈ ప్లాంట్ శుద్ధి చేస్తుంది. ఇలా శుద్ధి అయిన వ్యర్థ జలాలను తిరిగి వాడుకయిలోకి కూడా తీసుకునిరావచ్చు. కాకుపోతే ఇలా శుద్ధి జరిగిన నీటి వాడకం కేవలం మొక్కల పెంపుకానికి, లేదా టాయ్‌లెట్ల ఫ్లషింగ్‌కు ఈ నీటిని పునఃవినియోగిస్తుంటారు. ఈ పద్ధతి గేటెడ్ కమ్యూనిటీల్లో కనిపిస్తుంది. బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్(బీఓడీ) తో పాటు అన్ని విషతుల్యాలను తగ్గిస్తుంది.

ఎఫ్లుయెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఈటిపి)

ఈటీపీలు అంటే వ్యర్థ రసాయన జలాల శుద్ధి కర్మాగారం. ఇది రసాయన వ్యర్థాలతో పాటు మున్సిపల్ వ్యర్థ జలాలలో విలీనమైన ఇతురత్రా రసాయన వ్యర్థజలాలను శుద్ధిచేయగలదు. రసాయన శుద్ధి ప్రక్రియలో భాగంగా కెమికల్ ఆక్సిజన్ డిమాండ్, బయోలాజికల్ ఆక్సిజన్ డిమాండ్ స్థాయిలను తగ్గిస్తుంది. రసాయన వ్యర్థ జలాల్లోని టోటల్ డిజాల్వ్? సాల్వెంట్‌ను అంటే ఉప్పును తగ్గిస్తుంది. విడుదలైన వ్యర్థ జలాలను పునర్వినియోగానికి కూడా ఉపయోగియచువచ్చు.

మూసీలోకి ఏం చేరుతోంది?

మూసీ నదిలోకి పలు ప్రాంతాల్లో నేరుగా గృహ, వాణిజ్య, ఆసుపత్రుల వ్యర్థ జలాలు చేరుతున్నాయి. అలాగే రసాయన వ్యర్థ జలాలు వచ్చి చేరుతున్నాయి. పటాన్‌చెరు పారిశ్రామిక వాడ, జీడిమెట్ల పారిశ్రామిక వాడల రెండు ఈటీపీల ద్వారా అంబర్‌పేట్ ఎస్టీపీ కేంద్రానికి వ్యర్థ రసాయన జలాలు వచ్చి చేరుతున్నాయి. దీనికి తోడు అక్రమంగా డంప్ చేస్తున్న వ్యర్థ జలాలు, హుసేన్ సాగర్ నుంచి వ్యర్థ జలాలు మూసీలో చేరుతున్నాయి. మొత్తంగా 'కాక్‌టైల్ ఆఫ్ కెమికల్ వాటర్' వచ్చి చేరుతుంది.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మూసీ నది ప్రక్షాళన నమూనాపై అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. మూసీ ప్రక్షాళన కోసం నదీ తీరం, చుట్టుపక్కల చెరువులపై నిర్మించ తలపెట్టిన ఎస్టీపీ (సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్)లతో ఎలాంటి ప్రయోజనం లేదనీ, వాటి స్థానంలో ఈటీపీ (ఎఫ్లుయెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్)లు ఏర్పాటు చేయాలని పర్యావరణవేత్తలు, మూసీ పరిరక్షణ ఉద్యమకారులు కోరుతున్నారు. కేవలం గృహ వ్యర్థాలను మాత్రమే శుద్ధి చేసే ఎస్టీపీలతో పెద్దగా ప్రయోజనం లేదయిటున్నారు. ప్రమాదకరమైన రసాయనాలు, యాంటిబయాటిక్స్? ఆనవాళ్లు ఉన్న మూసీ, పరిసర చెరు వులను శుభ్రం చేయాలంటే ఈటీపీలు అవసరమయిటున్నారు. లేదా ఆయా చెరువుల్లో ఎలాంటి వ్యర్థాలు ఉన్నాయో అధ్యయనం చేసి ఎక్కడ ఎస్టీపీ ఉండాలో, ఎక్కడ ఈటీపీ పెట్టాలో నిర్ణయియిచడం మంచిదని చెబుతున్నారు. ఎస్టీపీలు మాత్రమే ఏర్పాటు చేస్తే ప్రభు త్వం ఆశియిచిన ప్రయోజనం నెరుమేరుదని చెబుతున్నారు.

ఎందుకు ఈటీ పీలు?

జీహెచ్ఎంసీ పరిధిలో ప్రస్తుతం 25 వరకు ఎస్టీపీలు ఉన్నాయి. పటాన్‌చెరు ప్రాంతంలో పారిశ్రామిక వ్యర్థజలాలు శుద్ధి చేసేయిదుకు ఈటీపీ ఉంది. పారిశ్రామిక వ్యర్థాలను ఈటీపీలు మాత్రమే శుద్ధి చేయగలుగుతాయి. ప్యాక్టరీల నుంచి వచ్చే వ్యర్థాల్లో ప్రమాదకరమైన రసాయనాలు ఉంటాయి. వీటిని నాలాలు, చెరువులు, బహిరంగ ప్రదేశాల్లో పారవేస్తే జనానికి తీవ్రమైన నష్టం జరుగుతుంది. తాగు నీటి వనరులన్నీ కాలుష్య కాసారాలుగా మారుతాయి. భూమిలోకి ఈ వ్యర్థాలు ఇంకి భూగర్భ జలాలు కూడా విషతుల్యంగా మారుతాయి. సిటీ శివారులు, పారిశ్రామిక ప్రాంతాల్లోని అనేక చెరువులకు ఇదే గతి పట్టింది. దీన్ని దృష్టిలో పెట్టుకొని పర్యావరణవేత్తలు, స్థానిక ప్రజల ఆందోళనల ఫలితంగా పటాన్‌చెరులో ఈటీపీ ఏర్పాటు చేసి అన్ని ఫ్యాక్టరీల వ్యర్థాలను అక్కడి పంపే ఏర్పాటు చేశారు. అయితే ఇది పూర్తి సామర్థ్యంతో పని చేయడం లేదున్నది గమనార్హం. పరిశ్రమల యజమానులు కూడా ఉత్పత్తి అయిన వ్యర్థాలను ఈటీపీకి పంపకుండా నాలాలు, చెరువుల్లో వదులుతున్న సంగతి తరచూ బయటపడుతూనే ఉంది. ఈ వ్యర్థాలతోపాటు ఇళ్లలో వినియోగించే కొన్ని రసాయనాలు వాడకుండా పారవేసే మందుల కారణంగా కూడా చెరువులు, భూగర్భ జలాల్లో ప్రమాదకర రసాయనాలు చేరుతున్నాయి. చెరువులు, నాలాల ద్వారా ఆ నీరు మూసీలోకి చేరుతోంది.

మూసీ నీటిలో సూపర్ బగ్

మూసీపై దేశ విదేశీ సంస్థలు, వర్సిటీలు, రీసెర్చర్లు అనేక పరిశోధనలు చేశారు. మూసీ నది ఎంత ప్రమాదకరంగా మారిందో చెప్పారు. ఆ నీటిలో ఎలాంటి విషపూరిత పదార్థాలు ఉన్నాయో నిరూప యిచారు. స్వీడన్‌కు చెందిన ఒక ఆర్గనైజేషన్ భారత్ శాస్త్రవేత్తలతో కలిసి చేసిన స్టడీలో ప్రపంచంలోనే అత్యంత కలుషితమైన నదుల్లో మూసీ ఒకటని తేలింది. 140 దేశాల్లోని 250 నదులపై చేసిన సర్వేలో మూసీ 22వ స్థానంలో నిలిచింది.

# నిజాయితీ కొరవడుతున్న కేసులు

న్యూఢిల్లీ,రజకీయ ప్రత్యర్థులను వేధించడమే లక్ష్యంగా మోడీ సర్కారు కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడానికి బరితెగిస్తోందన్న విమర్శలు కొనసాగుతున్నాయి. తమకు అనుకూలంగా ఉన్నవారిని ఒక రకంగా లేనివారిని మరో రకంగా చూస్తున్నారు. జగన్ విషయంలో చేసిన ఆరోపణలపై బిజెపి నేతలు స్పందించడం లేదు. జగన్ లోపాయకారిగా బిజెపికి అనుకూలంగా ఉన్నాడని విమర్శలు ఉన్నాయి. తెలంగాణలో కూడా కెసిఆర్ అనుకూలంగా ఉన్నందువల్లే ఆయనపైనా ఈగ వాలనీయలేదని అంటుఎన్నారు. ఈ విషయమై ఎన్ని విమర్శలు చేసినా కేంద్ర ప్రభుత్వ వైఖరిలో నామమాత్రపు మార్పు కూడా కనిపించడంలేదు. గతంలోనే ప్రతిపక్షాలన్నీ కలిసి మూకుమ్మడిగా అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. అయినా.. ఇడి, సిబిఐ వంటి సంస్థలను తమ జేబు సంస్థలుగానే మోడీ ప్రభుత్వం భావిస్తోంది. ప్రతిపక్షనేతలను నయానో, భయానో లొంగదీసుకోవడానికి, అలా లొంగని వారిని కేసులతో వేధించడానికి ఆ సంస్థలను దుర్వినియోగపరుస్తున్న తీరుపై రాజకీయ పార్టీల్లో ఆందోళన చెందుతున్నాయి. పొంగులేటి, గ్రంధి శ్రీనివాస్ లాంటి వారిని తప్ప పెద్ద తలకాలయ జోలికి వెళ్లడం లేదు. దర్యాప్తు సంస్థల దుర్వినియోగానికి తాజా నిదర్శనం. బిజెపి నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా గట్టిగా పోరాడుతున్నందునే ఇడి విపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుంది. దేశ రాజధాని ఢిల్లీలోనూ ఇదే స్థితి. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆప్ అధ్యక్షుడు కేజ్రివాల్‌తో పాటు ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు ఇడి బాధితులుగా మారడానికి కారకులెవరో అందరికీ తెలిసిందే. ప్రత్యేకహోదా కోసం నిలదీసినందుకు ఇడి తనను వేధిస్తోందంటూ గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ ఏకంగా రాజకీయాలకు గుడ్‌బై చెప్పడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి దుర్నీతికి, దుర్వినియోగానికి ఉదాహరణాలెన్నో! 2014వ సంవత్సరంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి గత ఏడాది జనవరి వరకు దేశ వ్యాప్తంగా 121 మంది రాజకీయ నేతలపై ఇడి కేసులు పెట్టి విచారణ చేపట్టింది. వీరిలో 115 మంది అంటే 95 శాతం మంది ప్రత్యర్థి రాజకీయ పార్టీలకు చెంది, బిజెపిని గట్టిగా వ్యతిరేకించేవారే కావడం గమనార్హం. ఇలా కేసులు నమోదైన వారు బిజెపిలో చేరితే వెంటనే వారిపై నమోదైన కేసులను ఎత్తివేయడం, వారిలో కొందరికి ప్రభుత్వ పదవులను సైతం కట్టబెట్టడం మోడీ సర్కారు బరితెగింపునకు మరో నిదర్శనం. మరోవైపు ఇడి కేసుల్లో నేరం రుజువై శిక్షపడినవి చాలా తక్కువ. అధికారిక లెక్కల ప్రకారం 2011 నుండి ఇడి 1600 కేసులు నమోదు చేసి, 1800 దాడులను ఇడి నిర్వహించింది. అయితే, నేరం రుజువై శిక్ష పడింది మాత్రం కేవలం 10 మందికి మాత్రమే! గడిచిన 18 ఏళ్లలో ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పిఎంఎల్‌ఎ) కింద 5,422 మందిపై ఇడి కేసులు పెట్టి దర్యాప్తు చేయగా, 23మందికి మాత్రమే శిక్ష పడింది. ఇది కేవలం 0.5శాతం మాత్రమే! దర్యాప్తు సంస్థలకు లేని ప్రత్యేక అధికారాలు ఇడి కి ఉండటమే కారణంగానే అంతా ఇడి అంటే భయపడుతున్నారు. ముఖ్యంగా న్యాయస్థానాల అనుమతి లేకుండానే ఆస్తులు జప్తు చేసే అధికారం ఒక సారి కేసు నమోదైతే నేరం చేయలేదని రుజువు చేసుకునే బాధ్యత నిందితునిపైనే మోపడం వంటి అధికారాలను ఇ.డి కి అప్పగించారు. ప్రస్తుత పార్లమెంటులోని ప్రతిపక్ష సభ్యుల్లో దాదాపు 90 శాతం మంది ఏదో ఒక కేంద్ర దర్యాప్తు సంస్థ నిఘానీడలో ఉన్నట్లు ఇటీవల విడుదలైన ఒక నివేదిక పేర్కొంది.తీవ్ర స్థాయిలో జరుగుతున్న ఈ అధికార దుర్వినియోగాన్ని అరికట్టి, దర్యాప్తు సంస్థల నిష్పాక్షికతపై ప్రజానీకంలో తిరిగి నమ్మకం కలిగించాల్సి ఉంది.

# ఇద్దరూ ఇద్దరే సుమా !

హైదరాబాద్,ఒకే సమయంలో ఇద్దరూ రెండు తెలుగు రాష్ట్రాలకూ సీఎంలుగా పనిచేశారు. ఆ టైమ్ లో అనేక సార్లు భేటీలు కూడా వేశారు. ఈ ఇద్దరికీ వయసులో ఎంతో తేడా ఉన్నా కూడా అచ్చం అన్నదమ్ములే అని అంతా అనుకున్నారు. అది సెటైరికల్ గా కూడా అన్న సందర్భాలు ఎన్నో.ఎందుకంటే ఇద్దరికీ ఎన్నో పోలికలు ఉన్నాయని చెబుతారు. ఇద్దరూ సీఎంలుగా ఉన్న టైమ్ లో తమ రాజ ప్రాసాదాలను దాటి బయటకు వచ్చిన దాఖలాలు లేవు. ఇద్దరూ జనాలకూ పార్టీ జనాలకు దూరం పాటించారు. ఇద్దరినీ కలవడం మంత్రులకూ ఎమ్మెల్యేలకూ కష్టసాధ్యం అన్న మాట వినిపించేది.ఇక ఇద్దరూ నిర్ణయాలు తీసుకోవడంలోనూ ఒకేలా ఉంటారు. తమకు తట్టిన ఆలోచనలతోనే ముందుకు సాగుతారు అని అంటారు. సిట్టింగులు అందరికీ టికెట్లు ఇచ్చి కేసీఆర్ 2023 ఎన్నికల్లో ఓటమి పాలు అయితే ఏపీలో 2024లో వైసీపీ అధినేత జగన్ సగానికి సగం మంది సిట్టింగులకు టికెట్లు సొంత నియోజకవర్గాలలో ఇవ్వకుండా కొందరికి బదిలీలు మరి కొందరికి అసలు ఇవ్వకుండా చేసి ఓటమిని తెచ్చుకున్నారు అని అంటారు.ఇలా అనేక విషయాలలో ఈ ఇద్దరికీ పోలికలు చెబుతారు. ఇక ఇద్దరూ భారీ ఓటమిని మూటకట్టుకున్నాక కూడా తమదైన శైలిలోనే రాజకీయాలు చేస్తున్నారు అని అంటున్నారు. కేసీఆర్ అసెంబ్లీకి రాకుండానే ఏడాదిగా గడుపుతున్నారు అని అంటున్నారు. ఆయన తరపున ఎమ్మెల్యేలు సభకు వస్తున్నారు. అక్కడికి అది ఒకింత ఊరటగా చెప్పుకోవాలి.ఏపీలో చూస్తే గత ఆరు నెలలలో రెండు సార్లు అసెంబ్లీ సమావేశం అయితే జగన్ రెండు సార్లు మొదటి రోజు కొద్ది గంటలు మాత్రమే ఉండి వెళ్ళిపోయారు. మూడవసారి బడ్జెట్ సెషన్ కి సిద్ధం అవుతున్న వేళ అసెంబ్లీకి రాను అని ఆయన మీడియా ముఖంగా చెప్పేశారు. ఇలా అటు కేసీఆర్ ఇటు జగన్ ఒకే విధంగా వ్యవహరిస్తున్నారు అని అంటున్నారు అని అంటున్నారు.గతంలో 23 సీట్లకే పరిమితం అయినా చంద్రబాబు అసెంబ్లీకి దాదాపుగా మూడేళ్ల పాటు వచ్చారని గుర్తు చేస్తున్నారు. అదే విధంగా గతంలో తెలంగాణా అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా లేకపోయినా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు హాజరయ్యారు అని కూడా చెబుతున్నారు. చట్ట సభల ద్వారా నాయకులు మాట్లాడినపుడే మరింత ప్రజాదరణ దక్కుతుందని అంటున్నారు.అంతే కాదు చట్ట సభలలో ప్రతిపక్షం ఉంటేనే రాణింపు ఉంటుందని కూడా అంటున్నారు. జగన్ అయినా కేసీఆర్ అయినా తాము సీఎంలుగా ఉన్నపుడు సభను మంచి మెజారిటీ ఉంది అన్న భావంతో పూర్తి ఆధిపత్యంతో నడిపారు అని అంటున్నారు. దాంతో ఇపుడు ఓడలు బళ్ళు అయిన వేళ సభకు వెళ్తే అధికార పక్షానికి కార్నర్ అవుతామన్న ఆలోచనతోనే రావడం లేదా అన్న చర్చ కూడా ఉంది.అయితే సభకు వెళ్లడం వల్ల జగన్ కేసీఆర్ లకే మేలు అని అంటున్నారు. రాజకీయంగా వారికే అడ్వాంటేజ్ అవుతుందని అంటున్నారు. సభలో ప్రభుత్వాన్ని ప్రజా సమస్యల మీద నిలదీయడం ద్వారా జనం మద్దతుని పొందవచ్చు అని అంటున్నారు. అదే సమయంలో ప్రభుత్వం నుంచి ఏమైనా విమర్శలు వచ్చినా లేక సర్కార్ పెద్దలు కార్నర్ చేసినా జనంలో కావాల్సినంత సానుభూతి కూడా దక్కుతుందని అంటున్నారు.ఇలా సభకు వెళ్లడం వల్ల బోలెడు ప్రయోజనాలు ఉన్నా కూడా రాకుండా ఉండిపోవడం నిజంగా పొరపాటే అని అంటున్నారు. సభకు వెళ్లకపోవడం వల్ల జనంలోకి రాంగ్ సిగ్నల్స్ పంపించిన వారు అవుతున్నారు అని అంటున్నారు. కేసీఆర్ అయితే రెండు సార్లు సీఎం గా చేశారు. ఈసారి బీఆర్ ఎస్ అధికారంలోకి వస్తే వారసులకు చాన్స్ ఉంటుంది.అందువల్ల అటు హరీష్ రావు, కేటీఆర్ సభకు వెళ్తున్నారు. జగన్ విషయం అలా కాదు ఆయనే మళ్లీ సీఎం అవుతారు.

# కేదార్‌నాథ్‌లో పేరుకుపోతున్న చెత్త




న్యూఢిల్లీ,ప్రకృతి వైపరీత్యాలు, విపత్తులు మానవాళి మనుగడపై ఎప్పటికప్పుడు హెచ్చరికలు చేస్తూనే ఉన్నాయి. మనిషి తన స్వార్థం, సౌలభ్యం కోసం ప్రకృతి వనరులను యదేచ్ఛగా విధ్వంసం చేస్తున్నాడు. కన్నెర్ర చేస్తున్న ప్రకృతి వైపరీత్యాలతో విరుచుకుపడుతూనే ఉంది. అత్యంత సున్నితమైన పర్వత శ్రేణులుగా పేరొందిన హిమాలయాల్లో మళ్లీ అవే తప్పులు జరుగుతున్నాయి. చార్‌ధామ్ పేరుతో ప్రసిద్ధిగాంచిన 4 పవిత్ర పుణ్యక్షేత్రాల్లో ఒకటైన కేదార్‌నాథ్‌లో టన్నుల కొద్దీ చెత్త పేరుకుపోతోంది. 2013లో ప్రకృతి సృష్టించిన విళయం కేదార్‌నాథ్ ఆలయం మినహా ఆ మార్గంలో గ్రామాలకు గ్రామాలనే తుడిచిపెట్టేసింది. అంత భారీ విపత్తులోనూ ఆలయం మాత్రం చెక్కుచెదరలేదు. మనిషి చేస్తున్న దుశ్చర్యలకు ప్రకృతి పంపిన హెచ్చరికగా ఆ ఘటన గురించి అప్పట్లో చెప్పుకున్నారు. గతానుభవాల నుంచి పాఠాలు నేర్చుకున్నారా అంటే అలాంటిదేమీ లేదని స్పష్టమవుతోంది. భక్తులు, యాత్రికుల తాకిడి కారణంగా పోగవుతున్న చెత్తను శుద్ధి చేయకుండా అక్కడ సహజసిద్ధంగా ఏర్పడ్డ గుంతల్లో నింపేస్తున్నారని వెల్లడైంది. సున్నితమైన ఈ ప్రాంతంలో గుంతలను చెత్తతో నింపేయడం పర్యావరణ ప్రేమికుల్లో ఆందోళన పెంచుతోంది.నోయిడాకు చెందిన ఓ పర్యావరణవేత్త రాబట్టిన సమాచారం ప్రకారం గత రెండేళ్ల మధ్యకాలంలో కేదార్‌నాథ్ ఆలయ సమీపంలో చెత్త పేరుకు పోయింది. వ్యర్థాలను నింపేశారు. టన్నులకొద్దీ వ్యర్థాలు ఉత్పత్తి అయ్యాయి. ఈ వ్యర్థాలను శుద్ధి చేసే వ్యవస్థ ఏదీ కేదార్‌నాథ్‌లో లేదని స్పష్టమైంది. వీటిని రీసైకిల్ చేస్తున్నామని కేదార్‌నాథ్ నగర్ పంచాయితీ అధికారులు చెబుతున్నప్పటికీ.. ఆ దాఖలాలు అక్కడ కనిపించడం లేదు. అక్కడి సిబ్బంది బాధ్యతారాహిత్యం చెత్తను గుంతల్లో పడేసి నింపేస్తున్నారని అర్థమవుతోంది.కేదార్‌నాథ్ ఆలయం సముద్ర మట్టానికి 12,000 అడుగుల ఎత్తులో ఉంది. ఇక్కడ హిమానీనదాలు ఉన్నాయి. పైగా హిమాలయాలు భూమ్మీద అతి తక్కువ వయస్సు కల్గిన పర్వత శ్రేణులు. ఇక్కడి భౌగోళిక పరిస్థితులు చాలా ప్రమాదకరంగా ఉంటాయి. అందుకే ఈ ప్రాంతాన్ని పర్యావరణ సున్నిత జోన్‌గా వ్యవహరిస్తారు. ఇలాంటి ప్రాంతాలను పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. కేదార్‌నాథ్ వెళ్లే యాత్రికులు, భక్తులు, అధికార యంత్రాంగంలో ఏమాత్రం స్పృహ లేకుండా పోతోంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే 2013 తరహా ప్రకృతి విపత్తులు పునరావృతమయ్యే ప్రమాదం పొంచి ఉందని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. కేదార్‌నాథ్ సహా హిమాలయాల్లో ఉన్న బద్రీనాథ్, యమునోత్రి, గంగోత్రి సహా అనేక ఇతర పుణ్యక్షేత్రాల్లో సైతం ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకు పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# మోడీకి బాబుకి మధ్య గ్యాప్ పెంచేలా వైసీపీ ఎంపీ ట్వీట్!

అమరావతి,దేశానికి మూడోసారి ప్రధాని అయిన నరేంద్ర మోడీకి ఏపీలో నాలుగవ సారి సీఎం అయిన చంద్రబాబుకు మధ్య గ్యాప్ పెంచేలా ఒక హాటెస్ట్ ట్వీట్ ని వైసీపీ కీలక నేత, రాజ్యసభ సభ్యుడు వి విజయసాయిరెడ్డి రిలీజ్ చేశారు. ఈ ట్వీట్ ద్వారా మోడీకి ఫ్లాష్ బ్యాక్ గుర్తు చేసి ఇదీ బాబు సంగతి అని మరోసారి చెప్పదలచుకున్నా రా లేక అదే సమయంలో బాబుకు గతాన్ని గుర్తు చేస్తూ ఇరకాటంలో పెట్టదలచుకున్నారా అంటే ఏమో ఆయన ట్వీట్ వెనక చాలా వ్యూహాలే ఉన్నాయని అంటున్నారు.ఇంతకీ విజయసాయిరెడ్డి చేసిన ట్వీట్ ఏంటి అంటే చాలా సంచలనమైనదే. 2018లో ఎన్డీయే నుంచి టీడీపీ విడిపోయింది. ఆ టైం లో నరేంద్ర మోడీని అప్పటి సీఎం చంద్రబాబు గట్టిగా విమర్శించేవారు. ఆ నేపథ్యంలో మోడీ తల్లిని ఆయన భార్యను కూడా వ్యక్తిగతంగా వివాదంలోకి తీసుకుని వచ్చారు అని నాడు అంతా అనుకు న్నారు.అది ఇపుడు వైసీపీకి పొలిటికల్ గా ఆయుధంగా మారిందా అన్నది చర్చకు వస్తోంది. విజయసాయిరెడ్డి ట్వీట్ చేస్తూ ఈ రోజు వ్యక్తిత్వ హననం గురించి నీతులు చెబుతున్న చంద్రబాబు తన రాజకీయ జీవితంలో అంతా ఇతరులను దారుణంగా నిందిస్తూ వారి క్యారెక్టర్లను అసాసినేట్ చేస్తూ వెళ్లారని ఘాటైన విమర్శలు చేశారునరేంద్ర మోడీ తల్లిని సైతం రాజకీయాల్లోకి లాగి ఆమె గురించి ప్రస్తావించింది ఎవరు అని ట్వీట్ ద్వారా నేరుగా బాబుని ప్రశ్నించారు. అలా మోడీ సతీమణిని బహిరంగంగా నిందించింది ఎవరు అన్న ప్రశ్నను కూడా సంధించారు. బుల్ బుల్ హిందీలో హిందీలో ఇష్టారాజ్యంగా మాట్లాడింది ఎవరి మీద అని బాలయ్య అప్పట్లో ధర్మ పోరాట దీక్షలో మోడీ ప్రభుత్వాన్ని విమర్శించిన దాన్ని గుర్తు చేశారు.అంతే కాదు వైఎస్సార్ కుమార్తెను వేధించేందుకు అప్పట్లో ఇంటి నుంచే వెబ్ సైట్లను నడిపింది ఎవరూ అని ప్రశ్నించారు. వీటన్నింటి కంటే ముందు సొంత మానను ఆయన వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ నడి రోడ్డు మీద నిలబెట్టినది ఎవరు అని కూడా విజయసాయిరెడ్డి ప్రశ్నించరు.తన అత్త గారి మీద అవాకులు చవాకులు పేలింది ఎవరు అని మరో ప్రశ్న సంధించారు. మీ గురించి



చెప్పాలీ అంటే ఒకటా రెండా రాజకీయాల్లో మొదటి నుంచి ఇదే విధంగా వ్యక్తిత్వ హననం చేస్తూ ఇపుడు నీతులు వల్లించడం మీకే చెల్లింది అంటూ చంద్రబాబు మీద ఘాటైన విమర్శలే పరోక్షంగా విజయసాయిరెడ్డి చేశారు.ఇక అవు పొలంలో మేస్తే దూడ గట్టున మేస్తుందా అని మధ్యలోకి నారా లోకేష్ ని కూడా లాగారు. మొత్తానికి చూస్తే చంద్రబాబు ప్రభుత్వం ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో అసభ్య అనుచిత పోస్టింగులు పెడుతున్నారని వైసీపీ కార్యకర్తలను అరెస్ట్ చేయించడం మీద విజయసాయిరెడ్డి అలా ఘాటు కామెంట్స్ చేశారు అన్న మాట.ఈ మధ్యలో ఆయన అంశాలను తీసుకుని వచ్చారు. అలాగే ఎపుడో ఆరేళ్ల క్రితం మోడీ మీద చంద్రబాబు విమర్శలను అంతా మరచిపోయారు అనుకుంటే వాటిని మళ్లీ తెచ్చి ముందు పెట్టడం ద్వారా మోడీకి బాబుకు మధ్య కుదిరితే గ్యాప్ పెంచేయడానికి కూడా చూసారా అన్న చర్చ కూడా సాగుతోంది.ఏది ఏమైనా సోషల్ మీడియా యాక్టివిస్టుల అరెస్ట్ కాదు కానీ వైసీపీ వర్సెస్ కూటమిగా ఏపీ పాలిటిక్స్ గరం గరం గా మారింది.ఇందులోకి పాత విషయాలూ చర్చకు వస్తున్నాయి,మరిన్ని ముందు ముందు వస్తాయేమో చూడాల్సి ఉంది.

# అభివృద్ధి పేరుతో ప్రజావంచన..

న్యూఢిల్లీ,వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతోంది. పడికట్టు పదాలు బాగా అలవాటు చేసుకున్నారు. అభివృద్ధి పేరుతో నయవంచన సాగుతోంది. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరని గుర్తించాలి. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉండేదని,కానీ, మేం దాన్ని అమలు చేసి చూపుతున్నాం. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం అన్న పదాలు వినడానికి బాగానే ఉంటాయి. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు. నిజానికి దేశంలో ఎక్కడ ఎలాంటి పంటలు పండుతున్నాయి. వాటికి ఎంత ఖర్చవుతుంది. రైతులు ఏంకోరుకుంటున్నారన్న చర్చ చేయడం లేదు. వ్యవసాయ చట్టాలు ఎత్తేశాక వాటి గురించి చర్చించడం లేదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధం లోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ధ అబద్ధం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించా ల్సిన అవసరం ఉంది. అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించడం జరిగిందన్న విషయంలో అబద్దాలను అందంగా చెప్పారు. 2014కు ముందు దేశం అనేక సవాళ్లను ఎదుర్కొందన్న ఆర్థిక మంత్రి.. ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయని చెప్పడం మోసం చేయడం తప్ప మరోటి కాదు. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం కూడా బలంగా ఉంది. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకో వచ్చు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలి స్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నా మంటేనే.. ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ది పొందారని గర్వంగా చెప్పుకోవడం సిగ్గుచేటు.. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప




మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పకుండా ఉంటే బాగుండేది. అయితే పాలకులు సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్న మాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నా మంటున్నారు. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ది జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. ఇల్లు కొనుక్కోగలిగే పరిస్థితులు లేకుండా చేశారు. స్టీల్, సిమెంట ఇతర ఇంటి నిర్మాణ ధరలు విపరీతంగా పెరిగాయి. దీనికితోడు వీటిపై 18శాతం జిఎస్టీ వాయింపు ఉండను ఉంది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 40 వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. హైదరాబాద్ లాంటి నగరంలో కోటిన్నర లేనిదే ఓ అపార్ట్‌మెంట్ రావడం లేదంటే ఇది అభివృద్ధి అవుతుందా.. లేక సామాన్యులకు ఇల్లు అందుబాటులో లేకపోవడమా అన్నది ఆలోచన చేయాలి. ఇందులో జిఎస్టీ పదినుంచి 12 లక్షలు, రిజస్ట్రేషన్‌కు ఓ పదిపదిహేను లక్షలు కట్టాలంటే ఎంత భారం పడుతుందో ప్రభుత్వాలు ఆలోచించడం లేదు.

# ఏడాదిగా మంత్రివర్గ విస్తరణకు దక్కని అనుమతి



హైదరాబాద్,ఏ పని సంకల్పించినా కాంగ్రెస్ ఢిల్లీ యాత్రలు చేయాల్సిందే..అక్కడి నుంచే అనుమతులు పొందాల్సిందే. కొత్తగా చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వాలకు స్వేచ్ఛ అనేది ఉండదు. తెలంగాణలో రేవంత్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తోంది. పలుమార్లు ఢిల్లీ దర్శన్ చేసుకున్నారు. ఒక్క పిసిసి చీఫ్‌ను మా÷–తరం నియమించుకోగలిగారు. అయితే ఇంత వరకూ ఖాళీగా ఉన్న ఆరు మంత్రి పదవుల్ని భర్తీ చేయలేదు. ఇవాళ..రేపు అని వాయిదాలు పడుతూనే ఉంది. ఇప్పటికి పది సార్లకుపైగా కేబినెట్ విస్తరణకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఇక విస్తరించడమే మిగిలి ఉందని ప్రచారం జరిగింది. కానీ ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తోంది. ఇటీవల దీపావళి తర్వాత కేబినెట్‌ను విస్తరిస్తామని రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పుడు దీపావళి కూడా ముగిసింది. ఆశావహులంతా తమ ప్రయత్నాలు తాము చేసుకుంటున్నారు. తెలంగాణ మంత్రివర్గంలో ఆరు ఖాళీలు ఉన్నాయి. మంత్రివర్గంలో ఎవరెవర్ని తీసుకోవాలన్న అంశంపై ఇప్పటికే కొన్ని పేర్లను రేవంత్ రెడ్డి హైకమాండ్ కు సమర్పించారు. అయితే ఆశావహులు చాలా ఎక్కవగా ఉండటంతో ఏ నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. గత డిసెంబర్‌లో ప్రభుత్వం ఏర్పడినప్పుడు పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఆరు ఖాళీలను భర్తీ చేయాలని అనుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అనుకున్నన్ని సీట్లు సంపాదించుకోలేకపోయారు. గతం కన్నా ఎక్కువ సీట్లే సాధించుకున్నా ఎనిమిది స్థానాలకే పరిమితమయ్యారు. అదే సమయంలో రేవంత్ రెడ్డి ప్రాధాన్యతను పెంచవద్దని ఆయన చెప్పిన వారికి కాకుండా ఇతరులకు మంత్రి పదవులు ఇవ్వాలని పలువురు సీనియర్ నేతలు హైకమాండ్ కు ఫిర్యాదు చేశారని అందుకే గ్రీన్ సిగ్నల్ రాలేదని చెబుతున్నారు. ప్రస్తుతం పన్నెండు మంది మంత్రులు మాత్రమే ఉన్నారు. ఆరు ఖాళీలు ఉండటం వల్ల ప్రభుత్వ పనితీరుపై ప్రభావం పడుతోంది. హోంశాఖ, విద్యాశాఖ వంటి వాటికి మంత్రులు లేకపోవడంతో వస్తున్న సమస్యలను అధిగమించడానికైనా త్వరగా పదవుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని రేవంత్ కోరుతున్నారు. అయితే వివిద రకాల సమీకరణాలు కలసి రాకపోవడం వల్ల హైకమాండ్ ఇంకా గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. దీపావళి తర్వాత హైకమాండ్‌ను ఒప్పించాలని అనుకుంటున్న రేవంత్.. ఈ మేరకు పండగ అయిపోయిన తర్వాత విస్తరణ ఉంటుందని చెప్పారు. ఇప్పటికే రేవంత్ ఎవరెవరికి పదవులు ఇవ్వాలో ఓ నిర్ణయానికి వచ్చారు. హైకమాండ్ సమీకరణాల్ని చూసుకుని ఓకే చేయడమే మిగిలింది. తెలంగాణ పొరుగున ఉన్న మహారాష్ట్రలో ఎన్నికలు జరుగుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి స్టార్ క్యాంపెయినర్‌గా ఉన్నారు. హైకమాండ్ కూడా మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలతో బిజీగా ఉంటుంది. ఇలాంటి సమయంలో అనుమతి ఇవ్వకపోవచ్చని ఎన్నికలు అయిపోయే వరకూ ఉండాలని సూచించే అవకాశం ఉందని చెబుతున్నారు. అదే జరిగితే .. పాలనకు ఏడాది దాటిపోయిన తర్వాత మాత్రమే అవకాశం లభిస్తుంది. రేవంత్ కు పలుకుబడి తగ్గిపోయిందని అందుకే మంత్రివర్గ విస్తరణకు అనుమతి ఇవ్వడం లేదని విపక్ష నేతలు చేస్తున్న ప్రచారానికి మరింత బలం సమకూరినట్లవుతుంది. అయితే కాంగ్రెస్ ఏ నిర్ణయం తొందరగా తీసుకోదు. తెలంగాణలో కూడా అదే జరుగుతోంది.

# కేఎంసీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో నీటి కొరత..



హైదరాబాద్ : రాష్ట్రంలో ప్రభుత్వ దవాఖానల పనితీరు రోజురోజుకు దిగజారుతున్నాయి. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రజల చావుకొచ్చినట్లయింది. బీఆర్ఎస్ హయాంలో ఓ వెలుగు వెలిగిన ప్రభుత్వ దవాఖానలు నేడు సౌకర్యాల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. కనీస సౌకర్యాలు లేకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. నిన్నటికి నిన్న నీళ్లు లేక నీలోఫర్ హాస్పిటల్‌లో ఆపరేషన్లు ఆగిపోగా తాజాగా.. వరంగల్ కేఎంసీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో నెలకొంది.దేశాయిపేట ఫిల్టర్‌బెల్ట్‌లో మరమ్మతుల కారణంగా నీటిసరఫరా నిలిచిపోయింది. అయితే ముందస్తు సమాచారం ఉన్నా కూడా అధికారులు నీటిని నిల్వ చేయకపోవడంతో సమస్యలు తలెత్తాయి. నీటి కొరతతో దవాఖానలో డయాలసిస్ సేవలు నిలిచిపోయాయి. దీంతో రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వెంటనే నీటి సరఫరా చేయాలని కోరుతున్నారు.

### కాంగ్రెస్ ఎమ్మెల్యే బాలకృష్ణ వివాదాస్పద వ్యాఖ్యలు

బెంగళూరు,ఆడవారిలాగా ఏడ్చేవారిని ఎవరు నమ్ముతారని జేడీఎస్ నేత దేవెగౌడ కుటుంబీకులపై కాంగ్రెస్ ఎమ్మెల్యే బాలకృష్ణ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా చెన్నపట్టణ నియోజకవర్గం చక్కెర గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఏడ్చేవారిని ఎవరైనా నమ్ముతారా..? అన్నారు. ఆడవారిలాగా ఏడుస్తారని, ఏడ్చేవారిని లీడర్‌లు అంటారా..? అన్నారు. అభ్యర్థి సీపీ యోగేశ్వర్‌కు సినిమాలలో కళ్లకు ఏదో పెట్టుకుని ఏడుస్తారు కదా... అలా నీవు ప్రయత్నించు అని సూచించానని అందుకు యోగేశ్వర్ తనకు అటువంటి ఏడుపులు రావని చెప్పారన్నారు. ప్రతి ఎన్నికల్లోనూ వారు ఏడ్చారని ప్రస్తుతం అభ్యర్థి నిఖిల్ అదే వరుసలో ముందుకు పోతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేశామని, మేం పురుషులను నమ్ముకోలేదని నోరు జారారు. మేం తల్లులను, ఆడబిడ్డలను నమ్ముకున్నామన్నారు.

# జగన్ కి పవన్ స్ట్రాంగ్ వార్నింగ్!

అమరావతి,ప్రస్తుతం ఏపీ రాజకీయాల్లో మూడు ఆరోపణలు, ఆరు కేసులు, తొమ్మిది అరెస్టులు అనే సందడి నెలకొందనే కామెంట్లు వినిపిస్తున్నాయి. మొన్నటి వరకూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై చర్చలు జరగ్గా.. తర్వాత మహిళలపై జరిగిన హత్యాచారాలపై చర్చలు జరిగాయి.. ఇప్పుడు సోషల్ మీడియాలో పోస్టింగులు చేసిన వారి అరెస్టుల గురించిన చర్చ జరుగుతుంది.అవును... హోంమంత్రే కాకుండా.. ముఖ్యమంత్రి దగ్గర నుంచి, మిగిలిన శాఖ మంత్రులతో పాటు చిన్నా చితకా నేతలు కూడా ఇప్పుడు కేసులు, అరెస్టుల గురించి వ్యాఖ్యానిస్తున్నారు! ఈ నేపథ్యంలో సోషల్ మీడియా కార్యకర్తల అరెస్టులపై స్పందించిన జగన్... ప్రతీ ఏపీ పోలీస్ అధికారికి చెబుతున్నా.. న్యాయాన్ని గౌరవించండి అని సూచించా రు. అనంతరం... న్యాయాన్ని గౌరవించండి.. ధర్మాన్ని కాపాడండి.. మీరు చేసిన ఇల్లీగల్ యాక్టివిటీస్ ని దగ్గరుండి బయటకు తీస్తాం.. డిప్యూటేషన్ పై పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయినా.. సప్తసముద్రాల అవతల ఉన్నా పిలిపిస్తాం.. అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర సంచలనంగా మారాయి.ఈ క్రమంలో... తమది మంచి ప్రభుత్వమే కానీ, మెతక ప్రభుత్వం కాదని చెబుతూ డిప్యూటీ సీఎం సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా.. ఐఏఎస్, ఐపీఎస్ లతో పాటు అధికారులకు వార్నింగ్ ఇస్తే సుమోటోగా కేసులు పెడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా జగన్, వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.గుంటూరులో జరిగిన అటవీశాఖ అమరవీరుల సంస్కరణ కార్యక్రమంలో పాల్గొన్న పవన్... మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరవై ఏళ్లు అధికారంలో ఉంటామంటూ అధికారులను ఇష్టం వచ్చినట్లు ఉపయోగించుకున్నారని.. ఘోరమైన తప్పిదాలు చేయించారని పవన్ విమర్శించారు.అనంతరం... మాజీ సీఎం అయినా, ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్నారు.. మీకు బాధ్యత ఉండాలి.. సప్త సముద్రాలు అవతల ఉన్నా పట్టుకొస్తామని తిరుపతి ఎస్పీ సుబ్బారయుడిని, రిటైర్ అయినా వదల బోమని డీజీపీని ఉద్దేశించి అన్నారు.. వారిపై చిన్న ఈగ వాలినా మీరే బాధ్యత వహించాలి అని పవన్ అన్నారు.దీంతో... తప్పుడు కేసులు పెట్టే పోలీసు అధికారులను వదిలిపెట్టమంటూ జగన్ ఇచ్చిన వార్నింగ్ కి పవన్



స్ట్రాంగ్ గానే రియాక్ట్ అయ్యారనే చర్చ మొదలైంది. ఈ సందర్భంగా పోలీసు అధికారులపై గతంలో పలువురు నేతలు చేసిన వ్యాఖ్యలు, హడావిడిలు తెరపైకి వస్తున్నాయి.ఏది ఏమైనా... జగన్ వ్యాఖ్యలకు పవన్ మాత్రం తగ్గేదే లే అంటూ విరుచుకుపడుతున్నారు. ఇందులో భాగంగానే "మీరు బెదిరిస్తే ఎవరూ బెదిరిపోరు" అంటూ జగన్ ని ఉద్దేశించి స్ట్రాంగ్ గా రియాక్ట్ అయ్యారు! ఇదే సమయంలో... షర్మిల అడిగితే భద్రత కల్పిస్తామని ఏపీ డిప్యూటీ సీఎం చెప్పారు.

### వైద్యవృత్తిని చాలెంజ్‌గా తీసుకోవాలి

మంగళగిరి,అత్యున్నత స్థాయికి చేరిన వారిలో ఎక్కువ మంది డాక్టర్లుగా కెరియర్ ప్రారంభించిన వారున్నారని, అలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని కేంద్ర సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. మంగళగిరి ఎన్నారై మెడికల్ కళాశాల విద్యార్థులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పెమ్మసాని శనివారం పాల్గొని మాట్లాడారు. నేడు ఎన్నో ప్రమాదకర రోగాలు ప్రజలను పీడిస్తున్నాయని, వాటిని అధిగమించడాన్ని ఒక ఛాలెంజ్ గా తీసుకోవాలని సూచించారు. జీవితంలో ఫెయిల్యూర్ అనేది మనల్ని బలోపేతం చేసేలా ఉండాలని, దాన్ని పాజిటివ్ గా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com